



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 291 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 9 జూలై 2025 పేజీలు : 12 వెల : 2/-


## మళ్లీ పాత ఉద్యోగంలోకి రిషి సునాక్!

- గోల్డ్‌మన్ శాక్స్‌లో సీనియర్ సలహాదారుగా చేరిన రిషి సునాక్
- కెరీర్ ప్రారంభించిన సంస్థలోనే మళ్లీ కీలక బాధ్యతలు
- జులై ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయాలకు తాత్కాలిక విరామం
- అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ అంశాలపై సలహాలు ఇవ్వనున్న సునాక్
- ఈ ఉద్యోగం ద్వారా వచ్చే జీతాన్ని పూర్తిగా చారిటీకే విరాళం
- ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అల్లుడిగా సునాక్‌కు ప్రత్యేక గుర్తింపు



## ఎర్ర సముద్రంలో లేజర్ దాడి...

- చైనాపై జర్మనీ ఆరోపణలు
- ఎర్ర సముద్రంలో జర్మనీ నిఘా విమానంపై లేజర్ దాడి
- చైనా యుద్ధ నౌక దుశ్చర్యగా జర్మనీ తీవ్ర ఆరోపణ
- చైనా రాయబారిని పిలిపించి నిరసన తెలిపిన జర్మనీ
- హూతీల నుంచి నౌకల రక్షణే ఆస్పైడ్స్ మిషన్ లక్ష్యం
- సురక్షితంగా వెనక్కి తిరిగిన విమానం, సిబ్బంది
- ఘటనపై ఇప్పటివరకు స్పందించని చైనా ప్రభుత్వం



## ఢిల్లీలో పాత వాహనదారులకు ఊరట...

- ఇంధనంపై నిషేధం నవంబర్‌కు వాయిదా
- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో పాత వాహనాల యజమానులకు తాత్కాలిక ఊరట
- ఇంధనం నింపడంపై నిషేధాన్ని నవంబర్ 1వ తేదీకి వాయిదా వేసిన కేంద్ర కమిటీ
- జూలై 1 నుంచి అమలవ్వాల్సిన నిబంధనపై ఢిల్లీ ప్రభుత్వ అభ్యంతరం
- 10 ఏళ్లు దాటిన డీజిల్, 15 ఏళ్లు దాటిన పెట్రోల్ వాహనాలకు ఈ నిబంధన వర్తింపు





## నారా లోకేశ్ బెంగళూరు టూర్ సక్సెస్

- ఒక్కరోజులో విశాఖకు రెండు భారీ ప్రాజెక్టులు!
- నేడు బెంగళూరులో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన
- విశాఖకు భారీగా తరలిరానున్న పెట్టుబడులు
- రూ.1500 కోట్లతో సత్వా గ్రూపు మిక్స్ డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్
- 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ జీసీసీ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు
- లోకేశ్ ఒక్కరోజు పర్యటనతో 35 వేల ఉద్యోగాల కల్పన

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ బెంగళూరులో జరిపిన పర్యటన భారీ విజయాన్ని సాధించింది. ఆయన పర్యటన ఫలితంగా విశాఖపట్నానికి రెండు భారీ ప్రాజెక్టులు రానున్నాయి. ఈ ఒప్పందాల ద్వారా నగరంలో ఏకంగా 35 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మంత్రి నారా లోకేశ్ - మిగతా2లో

## ఆగస్టు 15 నుంచి మహిళలకు
# ఉచిత ప్రయాణం


### అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం



- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు
- జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామం
- రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివి
- నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారు
- సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలి
- సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం

విశ్వం వాయిస్ న్యూస్ శ్రీశైలం

రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉంద న్నారు. మంగళవారం శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటలో నీటి వినియోగదారులతో సీఎం చంద్రబాబు సమావేశమ య్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రిజర్వాయర్లు.. ఆధునిక - మిగతా3లో



## డ్రీమ్‌లైనర్లు భద్రమే..

- 1000కి పైగా విమానాలున్నాయ్:
- ఆ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది
- అధికారిక దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నాం
- ప్రమాద ఘటనపై ఎయిరిండియా




## సీఎంగా డీకే శివకుమార్?

- వందమంది ఎమ్మెల్యేల మద్దతు
- రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారు
- రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు



## జగన్ భయంకర కుట్రలకు తెరలేపుతున్నాడు

- ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారు
- ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదు
- ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు
- ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## ఇడుపులపాయలో మహానేతకు ఘన నివాళులు

విశ్వం వాయిస్ న్యూస్ ఇడుపులపాయ

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వైయస్ఆర్ జిల్లా ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద వైయస్ఆర్ సతీమణి వైయస్ విజయమ్మ, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, వైయస్ఆర్‌సీపీ నేతలు నివాళులర్పించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు





## ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం..
# ఏపీ లిక్కర్ స్కామ్

- "గత ప్రభుత్వం ఐదేళ్లు ఇసుకలో భారీ దోపిడీ చేసింది
- లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి
- మంత్రి కొల్లు రవీంద్ర



విశ్వం వాయిస్ న్యూస్ కృష్ణా

ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం ఏపీ లిక్కర్ స్కామ్ అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లాలోని నాగాయలంక మండలం, సోర్లగోంది గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వం ఐదేళ్లు ఇసుకలో భారీ దోపిడీ చేసింది. లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి. - మిగతా3లో



## అధికారులకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలి

- తునిలో 'సుపరిపాలన తొలి అడుగు'
- జగన్‌పై మంత్రి పార్థసారథి ఫైర్
- కాకినాడ జిల్లా తునిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే యనమల దివ్య
- ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి
- పరామర్శల పేరుతో జగన్ అరాచకానికి ప్రయత్నిస్తున్నారని విమర్శ
- రెడ్ బుక్ భయం పాపాలు చేసిన వారికే

# ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు.

**టీడీపీ హయాంలోనే..**

సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు.

**అదే లక్ష్యం..**

తెలుగు రాష్ట్రాలు బాగుండాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

**బనకచర్ల వరకు నీరు వస్తే..**

ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు.



**ఏపీని విధ్వంసం వైపు నుంచి..**

ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

**మరో 75 అన్నా క్యాంటీన్లు..**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు.

**15 నుంచి మహిళలకు..**

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

## మళ్లీ పాత ఉద్యోగంలోకి రిషి సునాక్!

బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ తన రాజకీయ జీవితానికి తాత్కాలికంగా విరామం పలికి, తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన పాత సంస్థ గూటికే తిరిగి చేరుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ అయిన గోల్డ్‌మన్ శాక్స్‌లో ఆయన సీనియర్ సలహాదారుగా నియమితులయ్యారు. 2024 జులైలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఘోర పరాజయం తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. రిషి సునాక్ తన కెరీర్‌ను 2001లో ఇదే గోల్డ్‌మన్ శాక్స్‌లో ఒక జూనియర్ అనలిస్ట్‌గా ప్రారంభించారు. సుమారు రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ అదే సంస్థలో ఉన్నతస్థాయి బాధ్యతలు చేపట్టడం గమనార్హం. ఈ కొత్త పాత్రలో భాగంగా ఆయన అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక అంశాలపై సంస్థకు, దాని ఖాతాదారులకు వ్యూహాత్మక సలహాలు అందిస్తారు. ఈ నియామకంపై గోల్డ్‌మన్ శాక్స్ సీఈఓ డేవిడ్ సోలమన్ స్పందిస్తూ, "రిషిని మళ్లీ మా సంస్థలోకి ఆహ్వానిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఆయన అనుభవం మా ఖాతాదారులకు, సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుంది" అని ఫైనాన్షియల్ టైమ్స్‌కు తెలిపారు. 2024 ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రధాని పదవికి, పార్టీ నాయకత్వానికి రాజీనామా చేసిన సునాక్, అప్పటి నుంచి పెద్దగా ప్రజల్లోకి రాలేదు. ప్రస్తుతం రిచ్‌మండ్ ఎంపీగా కొనసాగుతున్నప్పటికీ, క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. భారత ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి అల్లుడైన సునాక్, ఈ పదవి ద్వారా తనకు అందే వేతనాన్ని పూర్తిగా తన చారిటీ సంస్థ అయిన 'రిచ్‌మండ్ ప్రాజెక్ట్'కే విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించడం విశేషం.

## ఎర్ర సముద్రంలో లేజర్ దాడి

ఎర్ర సముద్రంలో కొత్త ఉద్రిక్తతలు మొదలయ్యాయి. తమ నిఘా విమానాన్ని చైనాకు చెందిన యుద్ధనౌక లేజర్‌తో లక్ష్యంగా చేసుకుందని జర్మనీ సంచలన ఆరోపణలు చేసింది. ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన జర్మనీ, తమ దేశంలోని చైనా రాయబారిని పిలిపించి వివరణ కోరింది. ఈ చర్య ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. జర్మనీ రక్షణ మంత్రిత్వ శాఖ కథనం ప్రకారం, ఈ నెల ప్రారంభంలో ఈ ఘటన జరిగింది. హూతీ తిరుగుబాటుదారుల దాడుల నుంచి వాణిజ్య నౌకలను కాపాడేందుకు యూరోపియన్ యూనియన్ (ఈయూ) నిర్వహిస్తున్న 'ఆస్పైడ్స్' మిషన్‌లో భాగంగా జర్మనీ విమానం గస్తీ కాస్తోంది. ఈ సమయంలో చైనా యుద్ధనౌక ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా తమ విమానంపైకి లేజర్‌ను ప్రయోగించింది. దీంతో అప్రమత్తమైన పైలట్లు, ముందు జాగ్రత్త చర్యగా మిషన్‌ను అర్ధాంతరంగా నిలిపివేసి జిబౌటీలోని స్థావరానికి విమానాన్ని సురక్షితంగా తీసుకువచ్చారు. ఈ ఘటనలో విమాన సిబ్బందికి ఎలాంటి హాని జరగలేదని అధికారులు తెలిపారు. "చైనా చర్య సిబ్బంది భద్రతకు, మిషన్ కార్యకలాపాలకు ప్రమాదం కలిగించేలా ఉంది. లేజర్‌ను ఉపయోగించడం ద్వారా, చైనా యుద్ధనౌక మా సిబ్బందికి, విమానానికి ప్రమాదం తలపెట్టేందుకే సిద్ధపడింది" అని జర్మనీ రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. ఆస్పైడ్స్ మిషన్ కేవలం వాణిజ్య నౌకల రక్షణకు మాత్రమే పరిమితమని, సైనిక దాడుల్లో పాల్గొనదని ఈయూ స్పష్టం చేస్తోంది. మరోవైపు, జర్మనీ చేసిన తీవ్ర ఆరోపణలపై చైనా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. హూతీల దాడులతో ఇప్పటికే అట్టుడుకుతున్న ఎర్ర సముద్రంలో ఈ తాజా పరిణామం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తోంది.

## ఢిల్లీలో పాత వాహనదారులకు ఊరట

దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో (ఎన్‌సీఆర్) కాలం చెల్లిన వాహనాల యజమానులకు కేంద్ర వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) తాత్కాలికంగా ఊరట కల్పించింది. పాత వాహనాల్లో ఇంధనం నింపడాన్ని నిషేధిస్తూ జారీ చేసిన ఆదేశాల అమలును ఈ ఏడాది నవంబర్ 1వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈ నిబంధన జూలై 1 నుంచే అమల్లోకి రావాల్సి ఉంది. గడువు ముగిసిన వాహనాల వల్ల వాయు కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో, 10 ఏళ్లు దాటిన డీజిల్ వాహనాలు, 15 ఏళు దాటిన పెట్రోల్ వాహనాలకు ఇంధనం అమ్మరాదని సీఏక్యూఎం గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయం తొందరపాటు చర్య అవుతుందని, దీని అమలుకు అవసరమైన కార్యాచరణ, మౌలిక సదుపాయాల పరంగా సవాళ్లు ఉన్నాయని ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా సీఏక్యూఎంకు లేఖ రాశారు. ప్రజల నుంచి కూడా వ్యతిరేకత రావడంతో ఈ అంశాన్ని సమీక్షించిన కమిటీ, నిషేధం అమలును వాయిదా వేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి ఢిల్లీతో పాటు గుర్గావ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్ జిల్లాల్లో అమల్లోకి రానుంది. దీనికోసం పెట్రోల్ బంకుల వద్ద ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్‌ను స్కాన్ చేసి, 'వాహన్' డేటాబేస్ ద్వారా దాని వయసును గుర్తిస్తాయి. వాహనం కాలం చెల్లినదని తేలితే, ఇంధనం నింపవద్దని సిబ్బందిని అప్రమత్తం చేస్తాయి. నిబంధనల ఉల్లంఘనలను నమోదు చేసి, తదుపరి చర్యల కోసం సంబంధిత అధికారులకు పంపిస్తాయి. ఈ ఐదు జిల్లాల్లో అక్టోబర్ 31 నాటికి కెమెరాల ఏర్పాటు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## నారా లోకేశ్ బెంగళూరు టూర్ సక్సెస్

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం నాడు బెంగళూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూపు ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సమావేశం ముగిసిన కొద్ది గంటల్లోనే ఆ సంస్థ విశాఖలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. విశాఖలో 30 ఎకరాల విస్తీర్ణంలో రూ. 1500 కోట్ల వ్యయంతో 'సత్వా వాంటేజ్' పేరుతో ఒక అధునాతన మిక్స్ డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సత్వా గ్రూపు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 25 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రేడ్-ఏ ఆఫీసులు, ప్రీమియం నివాస గృహాలు ఈ క్యాంపస్‌లో భాగంగా ఉంటాయి. ఇదే పర్యటనలో భాగంగా, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటులో పేరొందిన ఏఎన్ఎస్ఆర్ సంస్థతో కూడా ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో 10 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు ఏఎన్ఎస్ఆర్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేసింది.

## అధికారులకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి అడుగు వేస్తున్నామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. మంగళవారం నాడు కాకినాడ జిల్లా తునిలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల గడప వద్దకే తీసుకువచ్చి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "పరామర్శల పేరుతో జగన్ రాష్ట్రంలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తున్నారు. 'నరుకుతాం, అడ్డొస్తే తొక్కేస్తాం' వంటి రెచ్చగొట్టే మాటలతో యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రజలు ఈ కుట్రలను గమనించాలి" అని అన్నారు. 'రెడ్ బుక్' వివాదంపై స్పందిస్తూ, "గత ఐదేళ్లలో చేసిన పాపాలు, దోపిడీలు, తప్పులు వారి మనసులో ఉన్నాయి కాబట్టే వైసీపీ నేతలకు రెడ్ బుక్ అంటే భయం పట్టుకుంది. బొత్స సత్యనారాయణ వంటి సీనియర్ నేతలు కూడా రెడ్ బుక్‌ను రాజ్యాంగంతో పోల్చడం విడ్డూరంగా ఉంది. ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే పాలన సాగుతుంది. మేం గత ప్రభుత్వంలా వ్యవస్థలను ధ్వంసం చేయం. తప్పు చేయని వారు ఎవరికీ, దేనికీ భయపడాల్సిన అవసరం లేదు" అని పార్థసారథి తేల్చిచెప్పారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన మంత్రి పార్థసారథి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం, పట్టణంలోని తారకరామనగర్‌లో ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను ఓపికగా విన్నారు. విద్యుత్తు సరఫరా, కాలువల మరమ్మతులు, ఉచిత గ్యాస్ వంటి పలు అంశాలపై ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ఆయన వెంటనే స్పందించారు. అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి, ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## జగన్ భయంకర కుట్రలకు తెరలేపుతున్నాడు

**అమరావతి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి భయంకర కుట్రలకు తెరలేపుతున్నారని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారని పయ్యావుల ఆరోపించారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదన్న పయ్యావుల.. ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని పారిశ్రామికవేత్తలకు.. ఉదయ్‌భాస్కర్ అనే వ్యక్తితో 200 మెయిల్స్ పెట్టించారని మంత్రి పయ్యావుల చెప్పారు. ఆ తర్వాత లేళ్ల అప్పిరెడ్డిని తెరపైకి తీసుకొచ్చారని.. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని పయ్యావుల అన్నారు. మేం పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నామన్న మంత్రి పయ్యావుల.. 'గత వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు.. జగన్ నీ ఏడుపు ఇంకెంతకాలం?' అని మంత్రి పయ్యావుల కేశవ్.. వైఎస్ జగన్‌కు ఘాటుగా కౌంటరిచ్చారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం.. ఏపీ లిక్కర్ స్కామ్

-మొదటిపేజీ తరువాయి

జిల్లాను సర్వనాశనం చేసిన కొడాలి నాని, జోగి రమేష్, వంశీ అవినీతి బాగోతాలు అన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక ప్రజల్లో అలజడులు సృష్టిస్తున్నారు. అందరం కలిసి జిల్లాలోని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నాం. గాడి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టాం. ఒకటో తేదిన జీతాలు, పింఛన్లు ఇస్తున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు చదువు భారం కాకూడదని సీఎం చంద్రబాబు తల్లికి వందనం కుటుంబంలోని పిల్లలందరికీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

## స్ట్రీట్ ఫైట్‌కు సిద్ధమవుతున్నారా?

-మొదటిపేజీ తరువాయి

సవాల్ విసురుతున్నారు.వైఎస్ జగన్ పదే పదే వచ్చే ఎన్నికల్లోనూ గెలుపు తథ్యమని చెబుతుండటంతో పాటు అవసరమైతే కొత్త తరం నేతలను ఎంపిక చేస్తామని చెబుతుండటంతో ఇక బయటకు రాక తప్పడం లేదు. ప్రధానంగా జగన్ కూడా ఎవరు ఈ ఏడాది నుంచి యాక్టివ్ గా ఉన్నారు? ఎవరు ప్రజలకు, కార్యకర్తలకు దూరంగా ఉన్నారన్న లెక్కలు తీస్తున్నారట. వారు ఇన్నాళ్లు బయటకు రాకపోవడానికి గల కారణాలపై కూడా నివేదికలు తెప్పించుకున్నారని తెలిసిన నేతలు ఇక అసలుకే ఎసరు వస్తుందని భావించి ఇప్పుడు స్ట్రీట్ ఫైట్ కు సిద్ధమయ్యారు. జగన్ కూడా వరసగా కార్యక్రమాలను ఇస్తుండటం, ఏ నియోజకవర్గాల్లో ఎవరు పాల్గొన్నారన్నది రిపోర్టులు తెప్పించుకోవడంతో కొంత నేతల్లోనూ అలజడి స్టార్టయిందంటున్నారు.మొన్నటి వరకూ ఉత్తరాంధ్ర నేతలు పెద్దగా యాక్టివ్ గా లేరు. అలాగే తూర్పు గోదావరిజిల్లా నేతలు కూడా తమకు రాజకీయ భవిష్యత్ ఉంటుందా? లేదా? అన్నసందేహంలో ఉన్నారు. అయితే కాపు సామాజికవర్గంలోనూ కొంత సానుకూలత ఏర్పడటంతో పాటు జగన్ వైపు కొన్ని వర్గాలు మొగ్గు చూపుతున్నాయని తెలుసుకున్న నేతలు ఇక దూకుడుగా వెళ్లాలని నిర్ణయించుకున్నట్లే కనపడుతుంది. మరొక వైపు ఏదో ఒక సమస్యపై జగన్ జిల్లాల పర్యటనలకు వస్తుండటంతో కూడా తమ ప్రాంతానికి వచ్చినప్పుడు జగన్ కు తప్పుడు సమాచారం ఎవరైనా ఇస్తారేమోనని చెప్పి కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారట. పార్టీ కార్యాలయంతో పాటు నియోజకవర్గంలోనే ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఏడాదిలోనే ఫ్యాన్ పార్టీలో ఎంత మార్పు అని సొంత పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్నారు.

## జనవరి నుంచి మరో 62 అన్న క్యాంటిన్లు

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్‌లపై ప్రజల్లో పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. అందుకే దీన్ని ప్రతి అసెంబ్లీ నియోజవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే దాదాపు 113 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పుడు మిగతా 62 నియోజకవర్గాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జనవరి నాటికి ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం బిల్డింగ్‌లు నిర్మిస్తుంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ప్రక్రియ కూడా ప్రారంభించేశారు. ఈ భవనాలను డిసెంబర్‌కు పూర్తి చేసి జనవరిలో అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని చూస్తున్నారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రూ.61 లక్షలతో ఒక్కో భవనం నిర్మిస్తున్నారు. అంటే ఇప్పుడు కొత్తగా నిర్మించే భవనాలకు ప్రభుత్వం రూ.41.70 కోట్లు ఖర్చు చేస్తుంది. పేదలి ఆకలి తీర్చేందుకు ఈ అన్న క్యాంటీన్ కాన్సెప్ట్ తీసుకొచ్చారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్‌లు ఉన్నాయి. వాటిలో 1,84,500 మంది ఫుడ్ తీంటున్నారు. దీనిపై ప్రభుత్వం నెలకు రూ.11 కోట్లు ఖర్చు చేస్తోంది. అంటే ఏడాదికి రూ.132 కోట్లు వెచ్చిస్తోంది. అన్న క్యాంటీన్‌లలో ఐదు రూపాయలకే అన్నం పెట్టడంతో ఈ క్యాంటీన్లు ప్రజాదరణ పొందాయి. ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం కూడా పెడుతున్నారు. ఇలా ఫుడ్ పెట్టేందుకు టిఫిన్‌పై 17 రూపాయలు, మధ్యాహ్నం, రాత్రి భోజనంపై చెరో 29 రూపాయలు ఖర్చు చేస్తోంది. మొత్తంగా ఒక వ్యక్తి అన్న క్యాంటీన్‌లో మూడు పూటల భోజనం చేస్తే ఆ వ్యక్తిపై 75రూపాయలు ఖర్చు పెడుతున్నందన్నమాట. క్వాలిటీ ఫుడ్ ఐదు రూపాయలకే పెడుతుండటంతో నియోజక వర్గస్థాయిలో పెడితే మంచిందనే ఆలోచన ప్రజల్లో వచ్చింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు 70 అన్న క్యాంటీన్‌లు ఏర్పాటుకు ఓకే చెప్పారు. ఇప్పుడు ఉన్నవి ఎక్కువ పట్టణ, నగర ప్రాంతాలకే పరిమితం అయ్యాయి. అందుకే ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో క్యాంటీన్ ఉండేలా సర్దుబాటు చేస్తున్నారు. కొత్తగా మరో 62 నిర్మిస్తున్నారు. వాటిని జనవరిలో ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నారు.

## మూలపేట నుంచి మరో జాతీయ రహదారి

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పింది.. ఉత్తరాంధ్రలో కీలకమైన మరో గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు లైన్ క్లియర్ అయ్యింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నుంచి భీమిలి వరకు గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ హైవే నిర్మాణం కానుంది. ఇటీవల ఈ హైవే గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.. దీంతో ఓకే చెప్పారు. ఈ హైవే మూలపేట పోర్టుకు అనుసంధానంగా ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా, వేగంగా వెళ్లేందుకు ఉపయోగంగా ఉంటుందంటున్నారు.విశాఖపట్నం నుంచి భీమిలి వరకు జాతీయ రహదారి ఉంది.. భోగాపురం దగ్గర ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోంది.. అటు శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు ఆరు లేన్ల రహదారి అవసరం ఉందన గుర్తించారు. అందుకే భోగాపురం ఎయిర్ పోర్టుకు, మూలపేట పోర్టుకు కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు.. విశాఖపట్నం వరకు లింక్ చేయనున్నారు. అటు పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటుగా ఆక్వా పరిశ్రమలు కూడా వస్తాయని భావిస్తున్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ హైవేకు సంబంధించి ఫోకస్ పెట్టారు. ఆయన కూడా ఈ కోస్టల్ నేషనల్ హైవే ఆవశ్యకతను కేంద్రానికి వివరించారు. అయితే సుమారు 200 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు భూ సేకరణ ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ హైవేకు సంబంధించి ఆదేశాలు ఇంకా రాలేదని.. ఒకవేళ వస్తే కనుక డీపీఆర్ రెడీ చేస్తామంటున్నారు అధికారులు. ఈ ప్రాంతంలో అటవీ, తీరప్రాంత, జిరాయితీ, స్థలాలు ఎంత అవసరమో గుర్తిస్తామన్నారు.మరోవైపు మూలపేట పోర్టు పరిధిలో అమెరికాకు చెందిన ఎగ్జాంబిల్ కంపెనీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ పాలీఇథలీన్ పరిశ్రమను 1,250 ఎకరాల్లో రూ.83,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. గతవారం ఆ సంస్థ ప్రతినిధులు అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే.

## వన్ టైమ్ ఎమ్మెల్యేపై జరాభద్రం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఎవరినీ స్పేర్ చేసే పరిస్థితుల్లో లేరు. గత ఎన్నికల్లోనే సీనియర్ నేతలను పక్కన పెట్టారు. అలాంటిది ఏమాత్రం అలక్ష్యం ప్రదర్శించినా, పనితీరులో వెనకబడినా ఏ మాత్రం ఉపేక్షించరు. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేలు అర్థమయింది. ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేల్లో దాదాపు 90 శాతం మంది సొంత బలంతో గెలిచిన వారు కాదు. కేవలం టీడీపీ గుర్తు, కూటమి పార్టీల కలయిక వల్లనే ఒక్కసారిగా హైప్ క్రియేట్ అయి గత ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా స్ట్రయిక్ రేటు వచ్చింది. చంద్రబాబు నాయుడులో కూడా ఆత్మవిశ్వాసం పెరిగింది. మరోసారి జగన్ ను రానిచ్చేది లేదని చంద్రబాబు పదే పదే చెబుతుండటానికి కారణం కూడా అదే.2029 ఎన్నికల నాటికి ఇక నియోజకవర్గంలో వెనకబడిన ఎమ్మెల్యేలకు టిక్కెట్ ఉండదు. ఆయనకు కార్యకర్తలు ముఖ్యమని పదే పదే చెబుతున్నారు. ఎమ్మెల్యేల పనితీరును నెలవారీ సమీక్షలు చేస్తానని, అనుకున్న లక్ష్యాలను నెరవేరిస్తేనే తిరిగి టిక్కెట్ అని, లేకుంటే వన్ టైమ్ ఎమ్మెల్యేలుగానే మిగిలిపోతారని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. తనకు పార్టీ ముఖ్యం. తిరిగి గెలవడమ లక్ష్యం. అంతే కాని కొత్త ముఖాలు అస్సలు ప్రధానం కాదు. ఈ విషయం ఎమ్మెల్యేలకు కూడా తెలియంది కాదు. వార్నింగ్ లు ప్రస్తుతం సుతిమెత్తంగానే హెచ్చరిస్తున్నా అవి రేపు టిక్కెట్ల కేటాయింపు సమయంలో కౌంట్ అవుతాయన్నది అందరూ అంగీకరిస్తున్న మాట.2024 ఎన్నికల్లో సీనియర్ నేతలను చంద్రబాబు నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ లేదు. పొత్తులో భాగంగా అనేక మంది నేతలు టిక్కెట్లు కోల్పోయారు. ఇక ఒక కుటుంబానికి ఒక టిక్కెట్ అన్నది ఖచ్చితంగా అమలు చేశారు. జేసీ, కోట్ల వంటి కుటుంబాలను కూడా కేర్ చేయలేదు. కేవలం ఒక టిక్కెట్ ను మాత్రమే ఇచ్చి దానితో సంతృప్తి పడమన్నారు. అంటే మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు ఎఫెన్స్ లో వెళ్లినప్పుడు ఇక వచ్చే ఎన్నికల్లో ఇంకెంత స్పీడ్ గా ఉంటారో వేరే చెప్పాల్సిన పనిలేదు. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు కేటాయిస్తారన్నది వాస్తవం. అది కూడా అన్నీ లెక్కలు వేసుకుని మరీ బరిలోకిదింపుతారు. అందులో ఏమాత్రం సందేహం లేదు.ఇది వరకటి టీడీపీ కాదు. ఇప్పుడు చంద్రబాబుకు తోడుగా లోకేశ్ ఉన్నారు. ఇద్దరూ వేగంగా నిర్ణయాలు తీసుకునే నేతలే.పార్టీని గతంలో వీడి వెళ్లిన వారిని కూడా పెద్దగా పార్టీలోకి తీసుకోవడం లేదు. అదే సమయంలో పార్టీ లైన్ ను దాటి వ్యవహరించిన వారిని కూడా ప్రస్తుతం ఏమీ అనకపోయినా నాలుగేళ్ల తర్వాత మాత్రం అది కౌంట్ అవుతుంది. అందుకే ఎమ్మెల్యేలు గతంలో మాదిరిగా చంద్రబాబు మెతక వైఖరితో ఉంటారనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఆయన పూర్తిగా మారిపోయారు. అదీ ఆయన గత ఏడాది నుంచి నడుస్తున్న తీరును చూస్తుంటే అర్థమవుతుంది. ఈసారి అనేక మంది కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు, సీనియర్ నేతలకు కూడా భంగపాటు తప్పేట్లు లేదు.

# రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని 10 మందికి తీవ్రమైన గాయాలు



**గాయపడిన వారిని అంబులెన్స్‌లో కిమ్స్ కి తరలించిన ఆర్టీసీ యాజమాన్యం**

**చేతులు దులుపుకుందంటున్న బాధితుల బంధువులు**

**డబ్బులు కడితేనే వైద్యం అందిస్తామంటున్న వైద్య సిబ్బంది**


**దిక్కుతోచని స్థితిలో గాయపడిన ప్రయాణికులు**

**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పల్లిపాలెం సెంటర్లో కాకినాడ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సులు ఒకదానికొకటి ఓవర్టేక్ చేసుకుంటూ రావడం వల్ల ఒకదానికొకటి గుద్దుకుని బస్సులో ఉన్న ప్రయాణికులు పదిమందితీవ్రంగా గాయపడ్డారు మరొక మహిళకు నోటి దగ్గర రెండు పళ్ళుకు తీవ్రంగా గాయమైంది స్థానికులు ఇచ్చిన సమాచారంతో అమలాపురం ఆర్టీసీ సిబ్బంది అక్కడికి చేరుకుని తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను మహిళలను అంబులెన్స్ ఎక్కించి కిమ్స్ హాస్పిటల్ కి తరలించారు కిమ్స్ హాస్పిటల్ వైద్య సిబ్బంది తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను వారి బంధువులను మీరు వెంటనే డబ్బులు కడితే , మెడిసిన్, రాసి ఇంజక్షన్, స్కానింగ్, ఎక్రే తీస్తాం అంటున్నారని హాస్పిటల్ కి తీసుకు వచ్చిన ఆర్టీసీ యాజమాన్యం చేతులు దులుపుకొని వెళ్లిపోయిందని డబ్బులు కడితేనే వైద్యం చేస్తాం అనడంతో గాయపడిన ప్రయాణికులు వారి కుటుంబ సభ్యులు బంధువులు ఏం చేయాలో తెలియదు పరిస్థితులు లబోదిబోమంటూ బిక్క మొహం వేసుకుని చూస్తున్నారని ఆర్టీసీకి సంబంధించిన ప్రభుత్వ అధికారు లు వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన ప్రయాణికులకు వైద్యాన్ని అందించాలని వేడుకుంటున్నారు



## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్‌కు 2 లక్షలు విరాళం అందించిన భూపాలపట్నం ప్రసాద్ కుమారుడు వెంకట రాకేష్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 2 లక్షల రూపాయలు చెక్కును విరాళంగా భూపాలపట్నం ప్రసాద్ కుమారుడు వెంకట రాకేష్ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రాకేష్ మాట్లాడుతూ నేను చార్టెడ్ అకౌంట్ గా ఉద్యోగం సాధించిన నేపథ్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 2 లక్షల రూపాయలు విరాళం అందిస్తున్నానని ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతుల మణి కి కృతజ్ఞతా వందనాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి కాశిబాబు, తోట రవి, తోట గాంధీ, భూపాలపట్నం భూపాలపట్నం ప్రసాద్, ప్రియతమ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## రైతులూ... పంటల భీమా పథకాన్ని వినియోగించుకోండి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తి పంట సాగుకు పంటల భీమా పథకాన్ని రైతులు వినియోగించు కోవాలని శంఖవరం మండలం వ్యవసాయాధికారి పడాల గాంధీ రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మాసంపల్లి, గౌరంపేట గ్రామాల్లో రైతులకు అవగాహనా సమావేశాలను మంగళవారం నిర్వహించారు. ప్రత్తి సాగులోమొక్కలు నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రత్తిలో అంతర పంటల ఆవశ్యకత, పొలం గట్లపై కంది సాగు ప్రాముఖ్యత, కౌలు రైతుల కార్డుల ఆవశ్యకత, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బ్యాంకుల్లో ఋణాలు లేని ప్రత్తి సాగు రైతులు ఎకరాకు రూ. 2,000 లు, వరి సాగు చేసే రైతులు ఎకరాకు రూ. 760లు చొప్పున రైతు వాటా సొమ్ములను చెల్లించి పంటల భీమా పథకంలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ. ఆర్.మౌళి ప్రసాద్, ఉద్యాన వనశాఖ సహాయకులు సిహెచ్.సువర్ణరాజు, రైతులు పాల్గొన్నారు.

**రాయితీ, ఉచిత విత్తనాల పంపిణీ ...**

ఈరోజు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల రైతాంగానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ సరఫరా చేసిన, శుద్ధి చేసిన రాయితీ, ఉచిత విత్తనాల పంపిణీని మండల వ్యవసాయశాఖ ప్రారంభించింది. వరి విత్తనాలు ఆర్.జీ.ఎల్ 2537 రకాలు, బిపిటి 5204 రకాల విత్తనాలను, ఎన్.ఎఫ్.ఎస్.ఎన్.ఎం. పథకంలో మినుములు విబిఎన్ 8 రకము, టి.బి.జి. 104 రకము, అధిక దిగుబడిని ఇచ్చే పల్లాకు తెగులును తట్టుకునే రకాల విత్తనాలను రాయితీ ధరలకు, కందులు ఎల్.ఆర్.జి 52 రకం, ఇంద్రావతి రకం రాగులు మినీ కిట్లను 100 శాతం పూర్తి రాయితీపై రైతులకు అందజేస్తున్నారు. ఈ విత్తనాలు, పూర్తి సమాచారానికి అవసరమైన, అర్హులైన రైతులు వారి స్థానిక గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ శాఖ సహాకులను నేరుగా సంప్రదించాలి.

## వేళంగి గ్రామంలో 76 వ వైయస్సార్ జయంతి కార్యక్రమం.



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.** కాకినాడ రూరల్ కరప మండలం వేళంగి గ్రామంలో మెయిన్ రోడ్డు ప్రభుత్వ హాస్పటల్ దగ్గర ఉన్న పేద ప్రజల గుండె చప్పుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం స్వర్గీయ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయన 76వ జయంతి సందర్భంగా వైయస్సార్ పార్టీ నాయకులు పట్టా కొండలరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేళంగి గ్రామం వైయస్సార్ నాయకులు జవ్వాది రాంబాబు, సాన, ముదుగు కృష్ణ, సాంబత్తుల అప్పన్న, బాల యేసు తదితరులు పాల్గొన్నారు. పట్టా కొండలరావు మాట్లాడుతూ మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయి 16 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా బడుగు బలహీన వర్గాల వారు మర్చిపోలేదని ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108, 104, జలయజ్ఞం ఉచిత విద్యుత్ అనేకమైన పథకాలతో పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని, డైనమిక్ లీడర్ ఆయనకుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని, మరల మన ఆంధ్ర రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ అధికారంలోకి వస్తుందని మీడియాకు తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పేదల బియ్యం సీజ్.



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ రూరల్ మండలం, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి, కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామం డ్రైవర్స్ కాలనీలో గల ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 11,335 కేజీ ల పిడిఎస్ రైస్ బస్తాలను గుర్తించినారు, సదరు బియ్యంను పేద ప్రజల వద్ద నుండి కొనుగోలు చేసి, నిల్వ ఉంచిన ఇద్దరు ఆసాములు అయినా 1.అమలకోట వరహాలు, వి కె రాయపురం గ్రామం, సామర్లకోట మండలం, 2. తలారి వీరబాబు,వి కే రాయపూరం గ్రామం, సామర్లకోట మండలం అనువారుగా గుర్తించారు. సదరు పిడిఎస్ రైస్ బస్తాలను సీజ్ చేసి, భద్రత దృష్ట్యా ప్రభుత్వ ఎమ్ ఎల్ ఏస్ గోడౌన్స్ కి పంపి, సదరు ఇద్దరు ఆసాములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ అయినటువంటి శ్రీ మర్రి వీరాస్వామిఇచ్చిన ఫిర్యాదు పై ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎమ్ వీరబాబు క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీజ్ చేసిన బియ్యం విలువ సుమారు 5,27,077 రూపాయలుగా గుర్తించినట్లు తెలిపారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఒక బంగారు కుటుంబానికి మార్గదర్శిగా మారాలి





**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 (పబ్లిక్–ప్రైవేట్–పీపుల్–పార్ట్నర్‌షిప్) కార్యక్రమం కింద కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు 1.02 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించినట్టు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వెల్లడించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను స్వయంగా సందర్శించి, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ కలెక్టర్ ఆదర్శంగా నిలుస్తున్నారు.మంగళవారం జరిగిన సందర్శనలో కలెక్టర్ షణ్మోహన్ పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలోని దొండపాటి చార్లెస్ కుటుంబం, జగ్గంపేట మండలం కాట్రావుపల్లి గ్రామంలో శాంతా నాగదుర్గ కుటుంబం, ప్రత్తిపాడు గ్రామంలోని మాదే రమణ కుటుంబాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలతో ఏకాంతంగా మాట్లాడి, వారి ఆర్థిక పరిస్థితి, విద్య, ఆరోగ్యం, నివాస పరిస్థితులు, విద్యుత్తు, నీటి సరఫరా, రేషన్ తదితర ప్రభుత్వ పథకాలు అందుతున్న విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వడ్లమూరు గ్రామంలో నరేగా కింద చేపట్టిన పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.జిల్లాలో బంగారు కుటుంబాల కోసం ప్రతి ఉద్యోగి మార్గదర్శిగా ఉండాలన్న ఉద్దేశంతో పీ4 కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. “సాయం చేయగలిగే వారు మార్గదర్శులు, సాయం అవసరమైన వారు బంగారు కుటుంబాలుగా వ్యవహరించబడతారు. నేను వ్యక్తిగతంగా ఐదు బంగారు కుటుంబాలను స్వీకరించాను,” అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ నెల 15వ తేదీ కల్లా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కనీసం ఒక్క బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని లక్ష్యంగా పని చేస్తున్నట్టు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,710 బంగారు కుటుంబాలు మార్గదర్శుల ద్వారా దత్తత తీసుకోవడం జరిగింది. ఈ కుటుంబాల అవసరాలు, సమస్యలపై రెండు మూడు నెలల్లో ప్రణాళికా రూపకల్పన చేసి పేదరికాన్ని దూరం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో కె. శ్రీరమణి, జిల్లా ప్రణాళిక అధికారి పీ. త్రీనాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు వైకాపా క్షమాపణ చెప్పాలి - ఎమ్మెల్యే సత్య ప్రభ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళను అందునా ఎమ్మెల్యేని వ్యక్తిగతంగా కించపరుస్తూ మాట్లాడడం అత్యంత బాధాకరం.... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక వాదానికి, వారి మనస్తత్వానికి ఆ పార్టీ నాయకుల మాటలు, ప్రవర్తనే నిదర్శనం... ప్రజలు వారిని ఘోరంగా ఓడించినప్పటికీ వారి ఆలోచనలో గాని, వారి ప్రవర్తనలో గాని, వారి మాటల్లో గాని ఏ మార్పు రాకపోవడం చాలా దారుణం... అని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఖండించారు. మా సహచర ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు చాలా అనైతికంగా ఉన్నాయి. చట్టసభల్లో పనిచేసిన వ్యక్తులు మాట్లాడే మాటలుగా అవి కనిపించలేదు. వారు మాట్లాడిన మాటలు మొత్తం స్త్రీ జాతినే అవమానించినట్లుగా భావించవలసి వస్తోంది. అందువల్ల ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా లోకానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని సత్యప్రభ డిమాండ్ చేశారు. ఆ పార్టీ అధ్యక్షులు నుండి సామాన్య కార్యకర్త వరకు అనైతికంగా ప్రవర్తిస్తూ, అసభ్యకరంగా మాట్లాడుతూ ఉంటే సభ్య సమాజానికి వారిచ్చే సందేశం ఏంటో అర్థం కావడం లేదు. ఈ దేశంలో విలువలు లేని రాజకీయం చేయడం కేవలం ఒక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే చెల్లిందని సత్యప్రభ విమర్శించారు. అశాంతి, అల్లర్లను సృష్టించడం ద్వారానే ప్రజాస్వామ్యంలో మనుగడ కొనసాగించాలనీ అనుకుంటే అది అసాధ్యం. ప్రజాస్వామ్య విలువలు తెలియని వ్యక్తులకు చట్టసభల్లో ప్రజలు స్థానం ఇవ్వకూడదు. ఇలాంటి వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా ఏమాత్రం ప్రజల అంగీకరించ కూడదు. మా సహోదరి ప్రశాంతి రెడ్డి ఒక ఎమ్మెల్యేగా రాజకీయ పాలసీల మీద మాట్లాడితే, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆమెను వ్యక్తిగతంగా కించపరుస్తూ, అసభ్యకర పదజాలం వినియోగించడాన్ని ఒక మహిళా ఎమ్మెల్యేగా తీవ్రంగా ఖండిస్తున్నాను. మహిళలు అందరికీ ఆ మాజీ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని సత్యప్రభ డిమాండ్ చేసారు.




## సంపాదకీయం

# దేశాన్ని మింగుతున్న మత్తు విపత్తు

గంజాయి అనే మత్తు పదార్థం ఈ కాలంలో దేశాన్ని మానవీయ విపత్తుగా ముప్పతిప్పలు పెడుతోంది. గ్రామీణం గానీ, పట్టణం గానీ, పాఠశాలలైనా, కళాశాలలైనా, యువతీ యువకులైనా ... తేడా లేకుండా ఈ మత్తు మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. ఇది కేవలం ఒక మానసిక వ్యసనం కాదు. శారీరక ఆరోగ్యాన్ని, కుటుంబ పరిమితిని, సామాజిక సమతుల్యతను, ఆర్థిక స్థిరత్వాన్ని నాశనం చేసే భయంకరమైన వ్యాధిగా రూపుదిద్దుకుంది. గంజాయి అనేది "గంజి మొక్క" నుండి వచ్చే మత్తు పదార్థం. దీనిలో ప్రధానంగా ఉండే క్రియాశీల పదార్థం టెట్రా హైడ్రో. కానబినాల్, ఇది మెదడులోని స్వభావాన్ని ప్రభావితం చేస్తూ తాత్కాలిక ఆనందానుభూతిని కలిగించ గలదు. అయితే దీర్ఘకాల వాడకం వల్ల మానసిక అస్థిరత, భ్రమలు, నిస్పృహ, బహుళ వ్యక్తిత్వ లక్షణాలు, ఆందోళన, విపరీత భావోద్వేగాలు తలెత్తుతాయి. ఆరోగ్యపరంగా ఊపిరితిత్తుల సమస్యలు, గుండె వేగం పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి శారీరక దుష్ప్రభావాలు కలుగుతాయి. 2021లో ఆఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ రూపొందించిన డ్రగ్ వినియోగంపై జాతీయ సర్వే ప్రకారం దేశంలో సుమారు 3.1 కోట్ల మంది కనీసం ఒక్కసారి గంజాయి వాడినట్లు తేలింది. ఇందులో దాదాపు 70 లక్షల మంది గంజాయికి బానిసలుగా మారిన వారే. పట్టణాల్లో మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి వినియోగం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా 15 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు కల యువత దీనికి బలవుతున్నారు. గంజాయి వినియోగానికి ప్రధాన కారణాలలో ఒకటి – సులభ లభ్యత. దేశంలోని ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల ఏజెన్సీ ప్రాంతాలలో విస్తృతంగా సాగవుతోంది. అక్కడినుండి ఇది దేశ వ్యాప్తంగా అక్రమంగా రవాణా అవుతోంది. ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో కళాశాలలు, పబ్‌లు, పార్టీలు గంజాయి విక్రయాలకు కేంద్రాలుగా మారిపోయాయి. యువతలో స్నేహితుల ఒత్తిడి, సరదా ప్రయోగం అనే పేరుతో మొదలై, వ్యసనంగా మారుతోంది. నిరుద్యోగం, కుటుంబ కలహాలు, ప్రేమ విఫలాలు వంటి మానసిక ఒత్తిళ్లు కూడా గంజాయి వైపు నెట్టేస్తున్నాయి. అంతేకాదు, "గంజాయి హానికరం కాదు", "ఇది ఆయుర్వేద మందు" అనే తప్పుడు ప్రచారాలు కూడా యువతను ఈ మత్తులోకి తొక్కిస్తున్నారు. ఈ మత్తు పదార్థం ప్రభావం కేవలం వ్యక్తిగత స్థాయిలో కాకుండా కుటుంబానికి, సమాజానికి తీవ్రంగా విస్తరిస్తోంది. గంజాయి వాడకం వల్ల పాఠశాల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గిపోతోంది. తరచుగా గైర్హాజరు అవుతూ చివరికి చదువు మానేస్తున్నారు. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, మానసిక స్థిరత్వం కోల్పోవడం వలన ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. నేరాల శాతం పెరుగుతోంది. గంజాయి కొనుగోలుకు డబ్బుల కోసం దొంగతనాలు, దాడులు వంటి నేరాలకు పాల్పడే అవకాశాలు కూడా పెరిగాయి. డ్రగ్ ఆధారిత నేరాల శాతం గత ఐదేళ్లలో 32 శాతం మేర పెరిగిందన్నది ప్రభుత్వ గణాంకాలే చెబుతున్న నిజం. ఇటు తెలంగాణలో 2023లో మాత్రమే గంజాయి అక్రమ రవాణా కేసులు 850కి పైగా నమోదయ్యాయి. హైదరాబాదు, రంగారెడ్డి ప్రాంతాల్లోనే దాదాపు 220 కేసులు చోటుచేసుకున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖ, అల్లూరి సీతారామరాజు, పాడేరు, ముంపు ప్రాంతాల్లో గంజాయి సాగు కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 1,500 ఎకరాల గంజాయి సాగు గుర్తించబడి నాశనం చేయబడినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనటానికి కేంద్ర ప్రభుత్వం 1985లో మాదక ద్రవ్యాలు మరియు మానసిక ప్రభావ పదార్థాల చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయం, వినియోగం నేరంగా పరిగణించ బడుతుంది. కేంద్ర స్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, రాష్ట్రాల్లో పోలీసు శాఖలు, ఎక్సైజ్ శాఖలు గంజాయి వ్యాపారాన్ని అరికట్టేందుకు కృషి చేస్తున్నాయి. డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షణ, సరిహద్దుల్లో తనిఖీలు, రహస్య సమాచార మాధ్యమాల ద్వారా గంజాయి వాణిజ్యాన్ని గుర్తించి నిర్వీర్యం చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో అవగాహన సదస్సులు, కళాశాలల వద్ద డ్రగ్ నిరోధ శిబిరాలు నిర్వహించడం మొదలు పెట్టారు. 2025 నాటికి మత్తు పదార్థాల వినియోగాన్ని 50 శాతం తగ్గించాలన్న లక్ష్యంతో కేంద్రం "దేశీయ మత్తు నియంత్రణ చర్యల కార్యాచరణ పథకం"ను చేపట్టింది. ఇందులో అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, మానసిక చికిత్సలు, కుటుంబాల సహకారం వంటి అంశాలను మేళవించారు. కొన్ని రాష్ట్రాలు పాఠశాలల పాఠ్యాంశాలలో డ్రగ్స్ హానిపై ప్రత్యేక అధ్యాయాలు ప్రవేశ పెట్టాయి. అయితే ఈ చర్యలు సరిపోవు. సమాజం మొత్తం దీన్ని ఒక జాతీయ సంక్షోభంగా గుర్తించాలి. ప్రతీ పాఠశాల, కళాశాల, కుటుంబంలో ఈ విషయంపై చర్చ, చైతన్యం అవసరం. యువత మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఉండేందుకు వారికి మానసిక ఆరోగ్య మార్గదర్శకత అవసరం. ఉపాధి అవకాశాలు పెంచాలి. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా వంటి వేదికల్లో గంజాయి వాడకాన్ని ప్రోత్సహించే దృశ్యాలను నియంత్రించాలి. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ ఈ పోరాటంలో భాగస్వామ్యం ఉండాలి. గంజాయి మహమ్మారి మన దేశ యువతను బలి తీసుకుంటోంది. అది కేవలం ఒక మత్తు పదార్థం కాదు – అది ఒక భవిష్యత్ హంతక మార్గం. ఈ మత్తు మాయను అంతమొందించాలి. ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మానసిక నిపుణులు, సమాజ సేవా సంస్థలు, యువతీ, యువకులు – అందరూ చేతులు కలిపి పని చేయాలి. అంతే కాదు, మానవతా దృష్టితో ఈ వ్యసనాన్ని ఔషధ చికిత్స, పునరావాసం, బోధన, శిక్షణ, క్రమశిక్షణ అనే అంశాలుగా అర్థం చేసుకుని ముందుకెళ్లాలి. మన దేశం ఆరోగ్యంగా ఉండాలంటే మన యువత ఆరోగ్యంగా ఉండాలి. యువత చేతులు సృష్టి కర్తలుగా ఎదగాలి. మత్తు పదార్థాలకు బానిసలుగా కాక. యువతను గంజాయి సంకెళ్ల నుండి విముక్తి చేయాలంటే – చైతన్యంతో, శక్తితో, స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక అడుగు ముందుకు వేయాలి. అప్పుడు గంజాయి రహిత భారతం సాధ్యమే. అప్పుడు మన దేశ భవిష్యత్తు వెలుగులవైపు ప్రయాణిస్తుంది.

# భారతదేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు



20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 – 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందారు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవారు. ఆయనకు ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి.కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవారు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివారు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నారు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్స్‌లోని మొపెయి విశ్వ విద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నారు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించారు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చారు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1943–1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించారు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఆయన ముఖ్య కారకులు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించారు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నారు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగారు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నారు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. అయన తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించారు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నారు. ఇతడు జాతీయోద్యమంలో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర"లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించారు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం, భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్క, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్‌బీ ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943–44)బీ విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా. ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశారు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందారు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యూస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించారు.

# విలక్షణ నటుడు సంజీవ్ కుమార్


Pic courtesy: indiatoday.in

ఒక విలక్షణమైన నటుడు. రంగస్థలం అంటే అతనికి ప్రాణం. సినిమాల్లోకి రావాలని ప్రయత్నిస్తున్న సమయంలో రాజశ్రీ సంస్థ స్క్రీన్ టెస్ట్‌లో విఫలమయ్యాడు. అతడే ఆ తర్వాత జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడుగా రెండుసార్లు 'భారత్' అవార్డులను అందుకోవడం విశేషం. ఆయనే సంజీవ్ కుమార్. సంజీవ్ కుమార్ అసలు పేరు హరిహర్ జెఠాలాల్ జరీవాలా (హరిభాయ్ అని కూడా పిలిచేవారు.) ఆయన 1938 జూలై 9న సూరత్, బాంబే ప్రెసిడెన్సీ, బ్రిటిష్ ఇండియాలో ఒక గుజరాతీ పటేల్ కుటుంబంలో జన్మించారు. ఇతని బాల్యం సూరత్‌లో గడచింది. తరువాత ఆయన కుటుంబం ముంబాయికి తరలి వెళ్ళింది. అక్కడ ఒక ఫిలిం స్కూలులో సంజీవ్ కుమార్ శిక్షణ పొందారు. తద్వారా బాలీవుడ్‌లో నటుడిగా స్థిరపడ్డారు. నట జీవితాన్ని నాటక రంగం ద్వారా ప్రారంభించారు. మొదట ఇతడు ముంబాయిలోని "ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్", తర్వాత "ఇండియన్ నేషనల్ థియేటర్" సంస్థల నాటకాలలో వేషాలు వేశారు. రంగస్థల నటుడిగా ఇతడు 22 ఏళ్ల వయసులో ముసలి వేషాలు వేసేవారు. 1952లో శశిధర్ ముఖర్జీ బెంగాలి సినిమా 'బసు పరివార్' చిత్రాన్ని హిందీలో 'హమ్ హిందుస్తానీ' పేరుతో 1960లో పునర్నిర్మించారు. సునీల్ దత్, ఆశాపరేఖ్ జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా సంజీవ్ కుమార్ బాలీవుడ్‌కు పరిచయ మయ్యాడు. ఇతనితోపాటే ప్రేమ్ చోప్డా కూడా వెండితెరకు చేరువయ్యారు. హీరోగా హిందీ సినిమాలో పరిచయం కావడానికి సంజీవ్ కుమార్‌కు ఐదేళ్లు పట్టింది. 1965లో 'నిశాన్' అనే సినిమా ద్వారా కథా నాయకుడి వేషాలు వేయడం మొదలు పెట్టాడు. 1968లో 'సంఘర్ష్' సినిమాలో ప్రముఖ నటుడు దిలీప్ కుమార్‌తో కలిసి నటించారు. తరవాత 'స్మగ్లర్', 'పతి పత్ని', 'హుస్న్ అవుర్ ఇష్?', 'బాదల్' వంటి సినిమాల్లో నటించినా సంజీవ్ కుమార్‌కు పెద్దగా గుర్తింపు రాలేదు. హిందీ సినిమాలలోనే కాక మారాఠీ, తెలుగు, పంజాబీ, సింధీ, తమిళ, గుజరాతీ సినిమాలలో కూడా నటించారు. ఇతడు గుల్జార్, ఎ.కె.హంగల్, హృషీకేశ్ ముఖర్జీ, యశ్ చోప్రా, సుభాష్ ఘయ్, సత్యజిత్ రే మొదలైన దర్శకులతో పనిచేశారు. అరుణా ఇరానీ, జయ బాధురి, ఎల్.విజయలక్ష్మి, రాఖీ, లీనా చంద్రావర్కర్, సులక్షణా పండిట్, మౌసమీ చటర్జీ, యోగీతా బాలీ, అపర్ణా సేన్, షర్మిలా ఠాగూర్ మొదలైన నటీమణుల సరసన నటించారు. ఇతడు నటించిన షోలే చిత్రంలో ఠాకూర్ పాత్ర ఇతడికి మంచి పేరు తెచ్చి పెట్టింది. 'నయాదిన్ నయీరాత్' సినిమాలో తొమ్మిది పాత్రలను ధరించారు. ఈ పాత్రలను తమిళం (నవరాత్రి)లో శివాజీ గణేశన్, తెలుగు (నవరాత్రి)లో అక్కినేని నాగేశ్వరరావు పోషించారు. బాలీవుడ్‌లో ప్రవేశించిన తొలిరోజుల్లో లఘు బడ్జెట్ సి–గ్రేడ్ చిత్రాల్లో నటించారు. 1965లో 'నిషానా' సినిమాతో హీరో అవతార మెత్తిన సంజీవ్ కుమార్ అచిరకాలం లోనే 'ఖిలోనా' వంటి విభిన్న సినిమాల్లో అద్భుత నటనా వైదుష్యాన్ని చూపి, భవిష్యత్ ప్రస్థానానికి పునాదులు నిర్మించు కున్నారు. రాజిందర్ సింగ్ బేడి నిర్మించిన 'దస్తక్' సినిమా ఉత్తమ కథానాయకునిగా సంజీవ్ కుమార్‌కు జాతీయ పురస్కారాన్ని అందించింది. తరువాత గుల్జార్ దర్శకత్వం వహించిన 'కోషిష్', 'పరిచయ్' సినిమాలు విభిన్న పాత్రలను ప్రసాదించి సంజీవ్ కుమార్‌లోని అసలు సిసలైన నటుణ్ణి వెలికి తీశాయి. గుల్జార్ పర్యవేక్షణలోనే వచ్చిన 'ఆంధీ', 'మౌసమ్' సినిమాలు సంజీవ్ కుమార్ నట ప్రస్థానాన్ని సుస్థిరం చేశాయి. తరువాత గుల్జార్ దర్శకత్వంలో వచ్చిన 'కోషిష్' సినిమా సంజీవ్ కుమార్‌కు ఉత్తమ నటుడిగా జాతీయ బహుమతి తెచ్చి పెట్టింది. ఇక 'షోలే' సినిమాలో ఠాకూర్ బలదేవ్ సింగ్ పాత్రలో ఆయన ఒదిగి పోయారు. ఆయనకు పుట్టుకతోనే గుండెలో లోపం వుండేది. అది జన్యుపరంగా సంక్రమించినదే. 1976లో తొలిసారి గుండెపోటు వచ్చినప్పుడు అమెరికాలో బైపాస్ చికిత్స చేయించు కున్నారు. అయితే 1985 నవంబరు 6న సంజీవ్ కుమార్‌కు తీవ్రమైన గుండెపోటు వచ్చింది. దాంతో బ్రతికే అవకాశం లేకుండా పోయింది. అయితే ఆరోగ్యాన్ని సరిగ్గా పట్టించుకోక 47 సంవత్సరాలకే బ్రహ్మచారిగా మిగిలి తనువు చాలించారు. గుజరాత్ రాష్ట్రం సూరత్ లో ఒక వీధికి ఇతని స్మృత్యర్థం "సంజీవ్ కుమార్ మార్గ్" అని నామకరణం చేశారు. ఇతనిపేరుతో సూరత్‌లో ఒక పాఠశాల నెలకొల్పారు. 2013, మే 3వ తేదీ భారతప్రభుత్వం ఇతనిపై ఒక తపాలాబిళ్ల విడుదల చేసింది. 14 ఫిబ్రవరి 2014లో ఇతని స్వంత పట్టణం సూరత్‌లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి, ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోడీ 108 కోట్ల విలువైన సమావేశ మందిరాన్ని "సంజీవ్ కుమార్ ఆడిటోరియం" పేరుతో ప్రారంభించారు. ఇతని పేరుతో "సంజీవ్ కుమార్ ఫౌండేషన్" ఒక జాతీయ స్థాయి సేవా సంస్థ ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ బాలల విద్య, ఆరోగ్య, సాంస్కృతిక అభ్యున్నతికై పనిచేస్తున్నది.

## కాకలు తీరిన కమ్యునిస్టు యోధుడు

భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవ శాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలందించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్ లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్ ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు... నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళాశాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవహర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్ గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూనియన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసన సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వం లోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహరించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 1 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు, మెట్ల



**అమలాపురం రూరల్ మండలం విశ్వం వాయిస్ న్యూస్** సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అమలాపురం మండలం, తాండవపల్లి గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ జడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, గ్రామ కమిటీ నంద్యాల దొరబాబు, ఏరుబండి వెంకటేశ్వరరావు , పెచ్చెట్టి విజయలక్ష్మి, పార్లమెంటు అధికార ప్రతినిధి కైరాం రాము, పరమట శరత్ బాబు, నడింపల్లి ఉదయబాబు, మాడా మాధవి, గుత్తుల సాయిబాబు, కైరాం సత్తిబాబు, రంకిరెడ్డి శ్రీను, పొలమూరి శ్రీను మరియు తదితరులు

## కొబ్బరి రైతుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం



**అంబాజీపేట – విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్, అంబాజీపేటలోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో మంగళవారం కొబ్బరి రైతుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఉద్యాన అధిపతి స్థానం , ఉద్యాన పరిశోధన స్థానం డాక్టర్ ఎం ముత్యాల నాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగిన నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎం. ముత్తయ్య నాయక్ పర్యవేక్షణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తయ్య నాయక్ కొబ్బరి పంటల ఫస్ట్ , హార్వెస్ట్ ప్రాక్టీస్ సాగులో లాభనష్టాలు రైతులు అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులపై సవివరంగా వివరించారు. డాక్టర్ త్రినాధరావు మార్కెటింగ్ విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమాచారం అందించారు. డాక్టర్ నరసింహారావు పంటలను నాశనం చేసే పురుగులు, వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వీహెచ్అధికారులు, బ్లాక్ టెక్నికల్ అసిస్టెంట్‌లు, రైతులు , మహిళా రైతులు, మరియు కొబ్బరి ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యాచరణను విజయవంతంగా నిర్వహించిన డా వైయస్సార్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ %–% అంబాజీపేట మరియు శాస్త్రవేత్తలకు రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనూష , శైలజ , కోటేశ్వరరావు , దిలీప్ , ఏవి రమణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి76వ జయంతి వేడుకలు



**కొత్తపేట జులై 8.విశ్వం వాయిస్ న్యూస్.** దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిర్లజగ్గిరెడ్డి కొత్త పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఉన్న రోగులకు పాలు,పండ్లు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో కొత్తపేట జడ్పిటిసి గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్,మండల కన్వీనర్ ముత్యాల వీర భద్రరావు,ముసునూరి వెంకటేశ్వరరావు, డి.ఎస్, రాయుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా చేసే వరకు
# కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
### ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



కొత్తపేట జులై 8. విశ్వం వాయిస్ న్యూస్.కొత్తపేట నియోజకవర్గం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.వినూత్నంగా ఆర్టీసీ బస్సు ఎక్కి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రయాణికులకు వివరించిన జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి దివంగత నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా రావులపాలెం కాపుల కళ్యాణ మండపంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు సిరివరపు శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులకు సన్మాన కార్యక్రమం చేపట్టి పూలమాలలు వేసి రైతులచే వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేయించారు అనంతరం రైతులకు, వృద్ధులకు దుస్సాలు వాళ్ళతో సన్మానం చేసి పళ్ళ పంపిణీ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ప్రభుత్వం మత్తు నిద్రపోతూ ఉంది రైతు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 19 లక్షల 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలుగాను సుమారు వెయ్య 50 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంది.సోషల్ మీడియాలో పోస్టులు గాని సుప్రీంకోర్టు ఒక జడ్జిమెంట్ కొన్ని విధి విధానాలు ప్రకటించారు ఎవరు పడితే వారిని రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తాం కేసులు పెడతామని విధంగా జైల్లో పెడతామంటే కుదరదు ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు ఈ సంవత్సర కాలంలో బూటకపు హామీలు ఇచ్చి గద్దెనిక్కారో కనీస కార్యక్రమాలు చేపట్టకుండా కక్ష సాధింపు చర్యలు చేస్తూ పరిపాలన సాగిస్తున్నారు 45 రోజులు కార్యక్రమాలకు గాను మొదటగా బాబు షూరిటి మోసం గ్యారెంటీ లోగోను క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరిస్తున్నాము ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వైసిపి గ్రూపులో జాయిన్ అయ్యి మీ నిర్ణయాన్ని తెలియజేయవచ్చు తూటా అయినా లాటి అయినా ముందు మా మీద పడిన తర్వాతే మిగిలిన వారి మీదకు వస్తుంది అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఏడుకు ఏడు సీట్లు గెలిపించి వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా చేసే వరకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ పరిశీలకు రాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ కోనసీమలో ఏ జెండా అయితే రెపరెపలాడుతుందో అదే జెండా ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,జడ్పిటిసిలు, ఎంపీపీలు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా పేటీఎంను పండుగ వాతావరణంలో నిర్వహించాలి



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** ఈ నెల 10వ తేదిన నిర్వహించనున్న మెగా పేటీఎంను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్ జి.మమ్మీ పిలుపునిచ్చారు. అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో మెగా పేటీఎం నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, పాఠశాల హెచ్ఎం కడలి సాయిరామ్‌కు తగు సూచనలు చేశారు. మెగా పేటీఎంకు తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులను, దాతలను ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించాలన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటేందుకు ఆసక్తి కనబర్చిన వారందరికీ మొక్కలను ఉచితంగా అందజేయాలని సూచించారు. ఆహ్వాన పత్రాలను విద్యార్థులు తయారు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని, విద్యార్థులకు రుచిగా ఆహార పదార్థాలను వండించి వడ్డించాలని, అలాగే పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. మెగా పేటీఎం నిర్వహణకు తీసుకుంటున్న చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సమగ్ర శిక్షా ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ డి.రమేష్‌బాబు, ఏపీవో డాక్టర్ ఎంఏకే భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం యస్ కె బి అర్ కళాశాలలో జాబ్ మేళా

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీకోనసీమ భానోజీ రామర్స్ . కళాశాల (ఎస్.కె.బి.ఆర్) నందు పూర్వవిద్యార్థులు ఏర్పాటు చేసిన వారణాసి రాఘవులు సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్ మెంట్ నందు ఆదివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది ప్రముఖ ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు, విద్యార్థులను ఇంటర్వ్యూ చేసి, అర్హులైన వారికి ఆయా కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పించారు. ఈ నేపథ్యంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ డైరెక్టర్ ఎస్ ఎస్ ఆర్ మూర్తి మీడియాతో మాట్లాడుతూ కళాశాలలో ఇటీవల బి.కాం. డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థుల కు టాలీ ఇంటెర్న్ షిప్ నందు స్కిల్ సెంటర్ లో 4 నెలలపాటు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు, వారికి అనుభవజ్ఞులైన అధ్యాపకులచే జాబ్ స్కిల్స్, కమ్యునికేషన్ స్కిల్స్ నందు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణ అనంతరం జాబ్ మేళా ఏర్పాటు చేసి ఈ మేళాలో యస్ కె బి అర్ విద్యార్థులతోపాటు ఇతర కళాశాలల విద్యార్థులకు కూడా అవకాశం కల్పించామని అన్నారు. 23 మంది ఎస్.కె.బి.ఆర్. కళాశాల విద్యార్థులు ఇతర కాలేజీలకు చెందిన 6 గురు విద్యార్థులు జాబ్ మేళా నందు ఉద్యోగాలకు ఎంపికయ్యారని వెల్లడించారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు తమ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా మరింత మంది విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషిచేస్తామని మూర్తి వెల్లడించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బంధకవి రామజోగేశ్వరరావు కాంపిటేటివ్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీపరీక్షల శిక్షణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల పాలకవర్గం అధ్యక్షులు, ప్రిన్సిపల్, అభినందించారు.

## సుపరిపాలన ప్రచార కార్యక్రమంలో ఎంపీ హరీష్ ,మంత్రి సుభాష్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి,మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు.స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గాని,అభివృద్ధిలో కానీ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మరియు ప్రజలు ఏమైనా సలహాలు ఇస్తే తెలుసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి తెలపడమే కార్యక్రమ ఉద్దేశం అన్నారు.జగన్ అమ్మఒడి ఇంట్లో ఒకరికి మాత్రమే ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు తల్లికి వందనం చెల్లించామన్నారు.హామీల అమలులో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేశామన్నారు.కేంద్ర ప్రభుత్వం వేసే డబ్బులతో పాటు రైతులకు అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు.సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకు సమపాలల్లో ప్రజలకు అందిస్తామని ఎంపీ హరీష్ బాలయోగి,మంత్రి సుభాష్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుధా గణపతి అధ్యక్షతన అగ్ని బాధితులకు సహాయం

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం అబ్బిరెడ్డి వారి వీధి శివారు కామనగరువు పంచాయతీ ఒకటవ వార్డులో ఇటీవల కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు పూరి పాకలు అగ్నిమాపక ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కుంచె శాంతమ్మ వాసంశెట్టి పెద్దిరాజు రాజుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై స్పందించిన అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుధా గణపతి అధ్యక్షతన లయన్స్ క్లబ్ సభ్యులు 50 కేజీలు రైస్ కిరాణా సామాగ్రి బట్టలు స్టీల్ సామానులు బాధిత కుటుంబాలకి అందించారు. అదేవిధంగా అగ్నిప్రమాదం వల్ల సమీప తోటల 20 కొబ్బరి చెట్లు దగ్ధమైన రైతుకి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు లయన్ రవణం వేణు గోపాల్, పూర్వపు మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ లయన్ అనిల్ కుమార్,రీజియన్ చైర్ పర్సన్ లయన్ బూరగాయల శివరామకృష్ణ, కార్యదర్శి లయన్ బెహరా వీర హనుమంతరావు, డిస్టిక్ క్వెస్ట్ కోఆర్డినేటర్ లయన్ జంపన సుమన్ వర్మ,లయన్ సుగ్గ గోపి,లయన్ పట్నాల రమణ,లయన్ చిక్కాల సతీష్, లయన్ పెనుమాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రహదారి నిర్మాణం కోసం కలెక్టర్ కి వినతిపత్రం అందించిన కొంకి



**అయినవల్లి విశ్వంవాయస్ న్యూస్ జూలై 8** అయినవల్లిమండలం ముక్తేశ్వరం నుండి తోత్తరమూడి,నుండి జగన్నాధపురం. వెళ్లే రహదారి సమస్య పై ధర్నా వాయిదా పడిన కారణంగా మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి కొంకి వెంకట్రావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ని కలిసి రహదారి సమస్యపై వినతిపత్రం అందజేయడం జరిగింది. కలెక్టర్ మా సమస్యపై సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు కలెక్టర్ ని కలిసిన వారిలో జిత్తుక రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల కోసమే పనిచేయాలి
### ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల కోసమే పనిచేయాలని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పి గన్నవరం ఎమ్మెల్యే గిడి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశానికి ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నార్ను . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు తమ పరిధిలో ఎదురవుతున్న సమస్యలను నిష్పక్షపాతంగా సభ ముందు ప్రవేశపెట్టాలన్నారు. ప్రతిపాదన సమస్యలు పరిష్కారమయ్యాయా లేదా అన్నది తక్షణమే గమనించి, తదుపరి సమావేశంలో తప్పనిసరిగా చర్చించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు సూచిస్తూ – “మీ సేవా పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తి సమాచారం అందించాల్సిన బాధ్యత మీదే. పథకాల విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక వివరాలు, అవసరమైన సమాచారం ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి,” ఎమ్మెల్యే తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బూడిద వరలక్ష్మి , శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు , ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజా పతినిధులు ఈ పాల్గొన్నారు. సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధికి అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.

## చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** 8/07/2025 వ తేదీన అమలాపురం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ అనే కార్యక్రమంలో పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్థానిక డి.వై.ఈవో గుబ్బల సూర్య ప్రకాష్ పాఠశాల ఆవరణలో ఒక మొక్కను నాటి విద్యార్థులతో పర్యావరణ ఆవశ్యకత గురించి ముచ్చటించారు మరియు విద్యార్థులతో స్కూల్ క్యాంపస్ నుండి గడియార స్తంభం వరకు ర్యాలీని పాఠశాల ప్రిన్సిపాల్ వసు ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థిని విద్యార్థులు ప్లకార్డులు చేతబూని పర్యావరణ నినాదాలతో “మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి” అంటూ పట్టణ ప్రజలకు చక్కటి సందేశాన్ని అందించి పర్యావరణ సమతుల్యం పై అవగాహన కలిగేలా మొక్కల యొక్క ఉపయోగాన్ని వాటి ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ ఐ పిల్లా శ్రీనివాస్, కోఆర్డినేటర్ టి శ్రీనివాస్ , డీన్ టి రాజేష్ , సి బ్యాచ్ ఇంచార్జ్ అరవ శ్రీను , ఐ పి ఎల్ ఇంచార్జ్ జి శ్రీనివాస్ తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలేకుర్రు వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాట్లసుబ్బరాజు





**తాళ్ళరేవు,విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పోలేకుర్రు పంచాయతీ పరిధిలో మంగళవారం ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రైతులకు ఉద్యానవన మొక్కలు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద తాళ్ళరేవు మండలం పోలేకుర్రు పంచాయతీలో రైతు దడాల సింహాద్రమ్మ కు 60 కొబ్బరి మొక్కలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కొబ్బరి తదితర పండ్ల మొక్కలు సాగు చేయాలనుకుంటే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సంప్రదించి పొందవచ్చు అని ఒక ఎకరానికి 60 మొక్కలు చొప్పున అందచేస్తారని తెలిపారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు పాటు ఆ మొక్కలు పరిరక్షణ బాధ్యత ఎంజిఎన్ఆర్జిఎస్ కార్యక్రమం కింద ఇస్తుందని దీనికి కాను ప్రభుత్వం మూడు సంవత్సరాలకి సుమారు 76 వేల రూపాయలు వరకు వెచ్చిస్తుందని అన్నారు. ఉద్యానవన మొక్కలను పెంచే ఆసక్తి కలిగి ఉన్నవారు రైతులు ఎవరైనా సరే ఫీల్డ్ అసిస్టెంట్ ని సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కూటమి నాయకులు మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి బాబీ, ఉంగరాల వెంకటేశ్వరరావు, పంపన రామకృష్ణ, జక్కల ప్రసాద్ బాబు, సాధనాల వెంకట శివరామకృష్ణ, వడ్లమూరి సతీష్, వాడ్రేవు వీరబాబు, సాధనాల ప్రసాద్, రాంబాబు, గోవరాజు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమం గ్రామస్థాయిలో విజయవంతం

బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమల వేణి



**కాజులూరు,విశ్వంవాయిస్ న్యూస్:** మంగళవారం బందనపూడి గ్రామంలో వనమహోత్సవాన్ని పురస్కరించుకొని మూడువందలకుపైగా చెట్లు నాటే కార్యక్రమం విజయవంతంగా సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులకి మొక్కలను పంచాయితీ లో సర్పంచ్ తన సొంత ఖర్చులతో ఉచితంగా అందచేసే ఏర్పాట్లు చేస్తున్నాము అని చెప్పారు. ఒక చెట్టు నాటడం అనేది ఒక ప్రాణానికి ఊపిరి నాటినట్లే. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించాలంటే ప్రతీ ఒక్కరూ మొక్క నాటి దానికి రక్షణ కల్పించాలి అని పిలుపునిచ్చారు గ్రామ స్థాయిలో ఈ విధమైన పర్యావరణ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెరిగేలా చేయడం మరియు గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి తిరుమలవేణి , గ్రామ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది, వీఆర్వో,గ్రామ ప్రజలు సమూహంగా పాల్గొని తమ పర్యావరణ అభిమానం చాటుకున్నారు.

## ఎక్సైజ్ దాడుల్లో నాటు సారాయితో వ్యక్తి అరెస్టు



**కాకినాడ జిల్లా,విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం జరిపిన ఎక్సైజ్ దాడులలో ఒక వ్యక్తిని నాటు సారాయి అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం సామర్లకోట మున్సిపాలిటీ కుమ్మరి వీధి నందు గుబ్బల వీర ఆదివిష్ణు అనే వ్యక్తిని ఐదు లీటర్ల సారాయితో అరెస్టు చేశారు.సదరు వ్యక్తిని ఐదు లీటర్ల సారాయితో అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ కె రామ్మోహన్రావు తెలిపారు. ఈ దాడులలో ఎస్సై ఎం వి వి బి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలు రూ.15,000 వరకు పెంచాలి



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు సరిపోయే స్థాయిలో జీతాలు చెల్లించాల్సిన అవసరం ఉందని సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఈ కార్మికులకు రూ.6,000 నుండి రూ.10,000 మధ్య జీతాలు మాత్రమే అందుతున్నాయని, ఇవి తగినవి కావని తెలిపారు.తక్కువ జీతాలతో వారు ప్రతిరోజూ అప్పులు చేస్తూ జీవించాల్సి వస్తోందని, ఈ పరిస్థితుల్లో వారిలో అసంతృప్తి నెలకొనడం సహజమని అన్నారు. పారిశుధ్య కార్మికులు సంతోషంగా ఉంటేనే స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతాయని భావిస్తూ వారికి కనీసం రూ.15,000 జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. బూరుగుపూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నేతలు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాల అభివృద్ధికి అక్షరాస్యత పెంపు, బాల్యవివాహాల నిర్మూలన, విద్యను ప్రోత్సహించడం, చెడు వ్యసనాలను విడిచి మంచిమార్గంలో నడవాలని ప్రజలను ఆయన కోరారు. కులమతాలతో సంబంధం లేకుండా సమాజంలో ఒక్కటిగా మెలగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత అన్న మందకృష్ణ మాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, జూలై పదవ తేదీన పాఠశాలల్లో జరిగే తల్లిదండ్రుల సమావేశాల్లో ప్రతి ఒక్క తల్లిదండ్రుడు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం






**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట నియోజకవర్గం లో వైయస్సార్ జయంతి వేడుకలు ఆయా మండలాల్లో ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా మండల కేంద్రమైన జగ్గంపేటలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తమ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి ఆధ్వర్యంలో జగ్గంపేట గ్రామ ఉపసర్పంచ్ బండారు రాజా అధ్యక్షతన వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయం నుంచి అధిక సంఖ్యలో బైక్ ర్యాలీతో మెయిన్ రోడ్ లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి చేరుకున్నారు. అనంతరం అభిమానుల నడుమ భారీ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు ఈ సందర్భంగా బండారు రాజా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించాలని జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు .తమ నాయకుడు చంటిబాబు అందుబాటులో లేకపోయినా పిలుపుమేరకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు రావడం సంతోషదాయకరం అన్నారు .ఈ కార్యక్రమంలో దోమల గంగాధర్ ఏళ్ల అప్పారావు కాపు కంచి లక్ష్మణ దొర ముద్దాడ రాజబాబు బొద్దిరెడ్డి చక్రరావు జాన్ వెస్లీ ఉయ్యూరు నాని సూరిమిల్లి రాంబాబు కోన ముత్యాలరావు కర్రీ శ్రీను ముమ్మన సోమరాజు చిట్టిమోని సత్యనారాయణ ముల%శీ%పాక సురేష్ కొట్టు శివ రామకృష్ణ కేసునీడి శ్రీను వల్లేపు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో వైయస్ఆర్ స్థానం సుస్థిరం

### ఘనంగా వై యస్ ఆర్ 76 వ జయంతి వేడుకలు





**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే కాక పేద ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి స్థానం సుస్థిరం అని పార్టీ సీనియర్ నేత, కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ అన్నారు.మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి ఆధ్వర్యంలో జరిగిన వై యస్ ఆర్ 76 వ జయంతి వేడుకల్లో ఒమ్మి రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జడ్పీటీసీ బిందుమాధవి, రఘురామ్ వై యస్ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి జగ్గంపేట ప్రధాన కూడలిలో మరియు గోకవరం రోడ్డులో గల వై యస్ ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు, వై యస్ ఆర్ అభిమానులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. రఘురామ్ మాట్లాడుతూ వై యస్ ఆర్ జలయజ్ఞం ప్రాజెక్టులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీ ఎంబర్స్మెంట్,108,104, ఉచిత విద్యుత్, రెండు రూపాయల కిలో బియ్యం తదితర పథకాల ద్వారా పేద ప్రజలకు దైవం అయ్యారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డిగారు కూడా తండ్రి బాటలో పయనిస్తూ తండ్రికి తగ్గ తనయునిగా ఖ్యాతి గడించారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి పద్మా శ్రీను, చెరుకూరి మేరీ విజయ జయరాజ్, కొట్టు శివరామకృష్ణ,రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు,దత్తి శ్రీనివాసు, మల్లువలస శ్రీహరి,కట్టు రాజు,వేమగిరి రవి కుమార్, కొల్లు ఏసు, కొల్లు రాంబాబు, కేతగిరి రఘురామ్, బొండు అమృతరావు, మట్టాడి రవి కుమార్, బత్తిన అశోక్, చెరుకూరి రాజు, నక్కా వీర బ్రహ్మం, మద్రి పృథ్వి రాజ్, ముక్కా నాగు, జాస్తి నాగబాబు, పూసి వసంత కుమార్, ఆదినారాయణ, మధు, సైనం మోషే, సారిపల్లి వీరబాబు, కొత్తపల్లి మల్లన్న, దాకే రాము తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో జిల్లా కేంద్రంలో నేరసమీక్ష సమావేశం

**ప్రోహిబిషన్ – ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై చైతన్య మురళి**



**కాకినాడజిల్లా,విశ్వంవాయిస్ న్యూస్:** మంగళవారం తూర్పుగోదావరి జిల్లాలో డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వై చైతన్య మురళి ఆధ్వర్యంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వై చైతన్య మురళి మాట్లాడుతూ 23వ తేదీ జూన్ 2025వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పేరూరు గ్రామంలో స్పూరియాస్ లిక్కర్స్ కేసులో ఎంతో శ్రమించి చాకచక్యంగా పట్టుకున్న ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కే రవితేజ, కానిస్టేబుల్స్ జి హనుమంతరావు నాయుడు, ఎం భవనారాయణ, సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ వై చైతన్య మురళి అభినందించి సన్మానించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలాపురం మండలం పేరూరు గ్రామంలో ఈ ఘటన సంచలనం సృష్టించగా ఈ కేసులో పదిమంది ముద్దాయిలను అరెస్టు చేసి1065 లీటర్ల స్పిరిట్ ను ,125 బ్లాక్ విస్కీ బాటిల్స్ ను, ఒక లీటరు స్పూరియాస్ లూజు లిక్కర్ ను, ఒక మిషన్ ను,6000 ఖాళీ బాటిల్స్, 6000 మూతల ను,1 కేజీ కేరమిల్ ను,1 ఆటోను స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న స్పిరిట్ ను హైదరాబాదు నుంచి తెచ్చినట్లు గుర్తించి, ప్రత్యేక బృందాన్ని హైదరాబాద్ కు పంపించి దర్యాప్తు చేయిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు . కేసు దర్యాప్తులో ముద్దాయిని తెలిపిన సమాచారంతో పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు, పాయకరావుపేట అనకాపల్లి జిల్లా, కావలి నెల్లూరు జిల్లా, ఎక్సైజ్ స్టేషన్లలో స్పూరియాస్ లిక్కర్ కేసులు నమోదు చేయడం కనుగొన్నామని తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ కే రామ్మోహన్రావు, ఎస్సై ఎం వి వి వి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేయించిన ముసిరెడ్డి నాగేశ్వరరావు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు తన సొంత డబ్బులతో లక్ష రూపాయలు వెచ్చించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. ఇటీవల పడ్డ వర్షాల కారణంగా కాట్రావులపల్లి పెట్రోల్ బంక్ వద్ద నుంచి హై స్కూల్, ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా వెళ్లే సుమారు కిలోమీటర్ పైగా పెద్ద పెద్ద గోతులతో బురదమయంగా మారడంతో గ్రామ ప్రజల వాహనదారుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని ముసిరెడ్డి నాగేశ్వరరావు సేవా భావంతో సుమారు లక్ష రూపాయలు నిధులు వెచ్చించి మెటల్ వేయించి యంత్రాలతో రోడ్డుపై పెద్ద పెద్ద గోతులను పూడ్చేందుకు మరమ్మత్తు పనులు చేపట్టారు.దీంతో నాగేశ్వరరావు సేవలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు..

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట బీవిశ్వం వాయిస్ న్యూస్** గండేపల్లి మండలం జెడ్ రాగంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్తంగా నిర్వహించిన పండ్ల మొక్క లు నాటే కార్యక్రమం కి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మొక్కలు నాటే మంచి కార్యక్రమం ఎనర్జీఎస్ చేపట్టడం వల్ల ఇక్కడకు వచ్చే రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు మంచి ఆక్సిజన్ అందుతుందని వారి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కూడా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, జాస్తి వసంత్, కందుల చిట్టిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, శిలామంతుల వీరబాబు, కందుల కొండయ్య చౌదరి, కంటే సురేంద్ర, బొండా శ్రీనుబాబు, పిలా మహేష్, డాక్టర్ ప్రణీత్, ఎండిఓ కర్రిచంద్రరావు, ఏపీవో కృష్ణంరాజు, పోకల సుబ్బారావు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లరేవులో వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**తాళ్ళరేవు,విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలో మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక చెరువుగట్టు సెంటర్లో మండల అధ్యక్షుడు కాదా గోవింద్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లే సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గండేపల్లి మండలం జెడ్ రాగం పేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆసుపత్రికి వెళ్లే రోడ్డుకు జాతీయ రహదారి నుండి ఆరోగ్య కేంద్రం వరకు 60 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పరికల ఆసుపత్రిగా జెడ్ రాగం పేటలో సకల సౌకర్యాలతో నిర్మించడం జరిగిందని జాతీయ రహదారి నుండి ఆసుపత్రికి వెళ్లే రోడ్డు యుద్ధ ప్రాతిపదికిన 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ నిర్మాణం పలు జరుగుతున్నాయని ఎక్కడ రాజీ పడకుండా పూర్తి నాణ్యతతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, కందుల చిట్టిబాబు, మారిశెట్టి భద్రం, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, అడబాల ఆంజనేయులు, దాపర్తి సీతారామయ్య, కందుల కొండయ్య చౌదరి, కురుకూరి వీర వెంకట చౌదరి, దాపర్తి సీతారామయ్య, కంటే సురేంద్ర, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, డాక్టర్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ సారథి వైఎస్ఆర్ 76 వ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన మనెల్లి వెంకట్రావు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిలా సీతానగరం మండలంలో చీపురుపల్లి గ్రామం నందు వైయస్సార్సీపి గ్రామ ప్రెసిడెంట్ మనెల్లి వెంకటరావు ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ నేపద్యంలోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వెంకటరావు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా మనెల్లి మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ప్రజలకు సేవలు అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల్లో బ్రతికే ఉన్నాయని అన్నారు. అలాంటి మహనీయుని గుర్తు చేసుకుంటూ ఆయన పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం అందరి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఆయన పాలన,సంక్షేమ కార్యక్రమాలతో



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌పై చెరగని ముద్రవేశాయని అన్నారు. వైఎస్ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ మొదలుకుని,ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందించారని అన్నారు. కడప జిల్లా జమ్మలమడుగులో 1949 జులై 8న జన్మించిన వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి వైద్య విద్యను అభ్యసించారని పులివెందులలో ఆస్పత్రి నెలకొల్పి ఒక్క రూపాయికే వైద్యం చేసి రూపాయి డాక్టర్‌గా పేరు తెచ్చుకున్నారని అన్నారు.1978లో రాజకీయ అరంగేట్రం చేసిన ఆయన ఎమ్మెల్యేగా,ఎంపీగా,ప్రతిపక్షనాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి 2004లో ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారని ఈ సందర్భంగా వెంకట్రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మనెల్లి మరియమ్మ,గ్రామ వైసిపి నాయకులు గోపిశెట్టి తులసీరామ్,గోపిశెట్టి పెద్ద తులసీరామ్,గోపిశెట్టి అచ్చారావు, వడితే పార్వతి,వడితే లక్ష్మి,కరాడపు వెంకటకృష్ణ, కడారపు పద్మ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా డాక్టర్ వైయస్సార్ 76వ జన్మదిన వేడుకలు-.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ రాష్ట్రాల మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు మండలంలోని వాడ వాడల వైకాపాశ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళ వారం డాక్టర్ వైయస్సార్ 76వ జన్మదినం వేడుకలను పరిష్కరిం చుకొని కోరుకొండ, గాదరాడ, నిడిగట్ల, మధురపూడి, దోసకాయలపల్లి, నరసాపురం, బూరుగుపూడి, కోటి తదితర గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు, వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనమధ్య లేనప్పటికీ, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, ప్రాజెక్టుల నిర్మాణం వంటి మహత్ర కార్యక్రమా లకు శ్రీకారం చుట్టి, సంక్షేమ ప్రదాతగా అందరిలో వెలుగొందుతున్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ముఖ్య భూమిక పోషించి, కేంద్రంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తనయుడు జగన్మోహన్ రెడ్డి ప్రజా సేవలో తండ్రిని మించిన తనయుడుగా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ అధికారంలోకి తేవడానికి ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై, సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు అడపా కనకరాజు, బరుసు బద్రి, హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, పసుపులేటి బుల్లియ్య నాయుడు, తోరాటి శ్రీను, డాక్టర్ శీర్ల సుబ్రమణ్యం, పాలం నాగ విష్ణు, అశోక్, యడ్ల సత్యనారాయణ, యడ్ల సురేష్, వెంటపాటి దుర్గారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఓ కార్యాలయం నందు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు ఉన్నతాధికారుల నిబంధనలను వివరించిన ఎంఈఓ స్వామి నాయక్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండల కేంద్రం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఎంఈఓ స్వామి నాయక్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలకు ఉన్నతాధికారుల ఆదేశాలను,ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలంటూ అవగాహన కల్పించారు. అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులకు కల్పించాల్సిన వసతులు అన్నిటిని తప్పనిసరిగా పాటించాలని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనను అందించాలని యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు స్కూల్స్ కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# డాక్టర్ వై.ఎస్.ఆర్ పాలన రాష్ట్రంలో ఓ స్వర్ణయుగం

రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీ ఇంబర్స్ మెంట్ వంటి పథకాల రూపకర్త.. తండ్రిని మించిన తనయుడిగా జగన్ నవరత్నాలు అమలు

చంద్రబాబు హయాంలో పేదలకు తూట్లు పొడుస్తున్నారు.. మళ్ళీ జగన్ రావడం, పేదలకు ఉన్నత స్థితి రావడం ఖాయం

డా వైఎస్ 76వ జయంతి వేడుకలలో మాజీ ఎంపీ భరత్.. పలుచోట్ల కేక్ కటింగ్ లు,8వ వార్డులో దుప్పట్లు పంపిణీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ నివాళులర్పించారు. స్థానిక వి.ఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ లోని సిటీ వైసిపి కార్యాలయంలో దివంగత నేత డాక్టర్ శ్రీ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని, డాక్టర్ వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తాడితోట సెంటర్ వాంబే గృహాలదగ్గర, కోటగుమ్మం సెంటర్ దివంగత నేత డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర, క్వారీ మార్కెట్ సెంటర్ సెంటర్ దగ్గర, దానవాయిపేట ఫణీంద్ర స్కానింగ్ సెంటర్ తదితర చోట్ల జరిగిన దివంగత డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలలో మాజీ ఎంపీ భరత్ పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 8వ వార్డులో సత్తిరెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రవేశ పెట్టారని గుర్తు చేసారు. దీర్ఘకాలిక వ్యాధులతో, గుండె జబ్బులతో బాధపడే పేదలు ఎంతోమంది ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యం చేయించుకున్నారని ఆయన గుర్తుచేశారు. అలాగే పేదవర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో ఫీజు రీ ఇంబర్స్ మెంట్ ప్రవేశపెట్టారని, ఫలితంగా ఎన్నో కుటుంబాల్లోని పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని స్థిరపడ్డారని ఆయన పేర్కొన్నారు. అద్భుత పథకాలతో డాక్టర్ వైఎస్ పాలన ఒక స్వర్ణయుగంలా సాగిందని ఆయన అభివర్ణించారు. తండ్రి బాటలో తండ్రికి తనయుడిగా నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని భరత్ అన్నారు. చిన్నపిల్లలు పనులకు కాదు, బడులకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో అమ్మవడి అనే అద్భుత ప్రథకాన్ని జగన్ తీసుకొచ్చారని, తల్లుల ఖాతాల్లో డబ్బులు జమచేశారని ఆయన గుర్తుచేశారు.నాడు నేడు పేరిట స్కూల్స్ ని అభివృద్ధి చేసారని, పేదల పిల్లలు సిబి ఎస్ సి , ఐబీఎం, ఇంగ్లీషు మీడియంలో చదువుకునే పరిస్థితులు కల్పించారని భరత్ చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పేదలకు తూట్లు పొడిచే కార్యక్రమం జరుగుతోందని భరత్ విమర్శించారు. జగన్ సంక్షేమ పాలనపై దుష్ప్రచారం సాగించి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు. అయితే డాక్టర్ వైఎస్ అశీసులతో, ప్రజల దీవెనలతో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మళ్ళీ జగన్ వచ్చాక పేద బడుగు వర్గాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు.

## గాదరాడ ఇళ్లను 22/ఏ లో చేర్చడం దుర్మార్గం - బొడ్డు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపి ప్రభుత్వంలో గాదరాడ గ్రామంలో ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి సుమారు 13 ఎకరాలలోని వెయ్యి ఇళ్లను రీ సర్వేలో 22/ ఏ లో చేర్చి ప్రజలను ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని త్వరలోనే దాని నుండి విముక్తి కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రుడీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మంగళవారం ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలగడుగు కార్యక్రమంలో బొడ్డు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్డు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలన సంక్షేమాన్ని వివరిస్తూ, కుటుంబంలో అర్హులైన వారికి సంక్షేమం అందకపోయినా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే చంద్రబాబు, పవన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ ఏడాది ఎన్డీఏ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, పోలవరం, అమరావతి, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ఆధునీకరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళుతున్నా మన్నారు. ఎక్కువగా ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణాలు, రోడ్లు, డ్రైన్లు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం రీ సర్వేలో గాదరాడ గ్రామంలోని ఆంజనేయస్వామి పరిసరాల జిరాయితి భూమి సుమారు 13ఎకరాల్లో ఉన్న వెయ్యి ఇళ్లను 22/ఏ జాబితాలో చేర్చారని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టి తీసుకు వెళ్ళమని త్వరలోనే పరిష్కారం అవుతుందన్నారు. ఎంపీ పురందేశ్వరి, సభ్యులు బత్తుల సహకారంతో నియోజకవర్గంలోని సీసీ రోడ్లు, డ్రైలకు త్వరలోనే మోక్షం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది కాంతారావు, ఎంపిటిసి బలిరెడ్డి దుర్గరాజు, తెదేపా నాయకులు కంటే నాగకేశవరావు, రొంగల శ్రీనివాస్, వల్లేపల్లి గోపి, ఏడాకుల జగన్నాథం, మామిడి శ్రీను, బుద్ధ బాపూజీ, మాధబోయిన అప్పారావు, కొయ్యే సామ్యూల్, పరస శ్రీను, మాతా ప్రభు, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచితంగా వైద్యం అందించిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

ఆశయ సాధనకు అందరూ అంకితం

స్నేహానికి ప్రాణం ఇచ్చే వ్యక్తి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ఆర్ 76వ జన్మదిన వేడుకలు

వైఎస్ఆర్ కు ఘన నివాళి అర్పించిన నేతలు, కార్యకర్తలు

జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి, రౌతు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైఎస్ఆర్ ఆశయ సాధనకు అందరూ అంకితం అవ్వాలి, స్నేహానికి ప్రాణమిచ్చే వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ రాజమహేంద్రవరం పార్లమెంటరీ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను రాజమహేంద్రవరం తిలక్ రోడ్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆకుల వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా అందరికీ దివంగత మహానేత, మాజీ సిఎం వై.ఎస్ రాజశేఖర రెడ్డి కి 76వ జయంతి శు భాకాంక్షలు అన్నారు. వైఎస్ అంటే మనకు ఒక ఎమోషన్..ఒక స్ఫూర్తి.. ప్రజా మనసుతో పాలన సాగించిన ఒక మానవతా మూర్తి.. అందుకే ఆయన ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు మనమంతా జగనన్న సారథ్యంలో పయనిస్తున్నామన్నారు.ముందుగా అందరికీ దివంగత మహానేత, మాజీ సిఎం వైఎస్ రాజశేఖర రెడ్డి కి 76వ జయంతి శుభాకాంక్షలు అన్నారు. వైఎస్ అంటే మనకు ఒక ఎమోషన్..ఒక స్ఫూర్తి..ప్రజా మనసు తో పాలన సాగించిన ఒక మానవతా మూర్తి.. అందుకే ఆయన ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు మనమంతా జగనన్న సారథ్యంలో

పయనిస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి డాక్టర్ గా ఉంటూ 70 పడకల హాస్పిటల్ నిర్మించి పేదలకు ఉచిత సేవలు అందించారని పేర్కొన్నారు. పేద ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఆయన ముఖ్యమంత్రిగా ప్రపంచంలో ఏ వ్యక్తి అమలు చేయలేని ప్రజలకు ఉచితంగా వైద్యం అందించే విధంగా ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో ఫీజు రీఎంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టారని అన్నారు. పలు సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కోట్లాది మంది పుడతారని మరణిస్తారు అని, అయితే పదిమందికి మంచి చేసి ప్రజల మనసుల్లో నిలిచిన వారే గుర్తుండిపోతారని అన్నారు. వై ఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు సాధించేందుకు వైసీపీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. పాదయాత్ర చేసి భారత దేశ రాజకీయ చరిత్రను ఆయన తిరగరాసారని అన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టారని, అలాగే పేద విద్యార్థులు తలరాతలు మార్చేందుకు వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం పెట్టి ఉన్నత విద్య అందుబాటులోకి తెచ్చారని అన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలు ఆర్థిక స్వాలంబన సాధించేందుకు కృషి చేసిన దార్శనికుడు అని కొనియాడారు. రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయం దండగ కాదు, పండగ అని నిరూపించిన మహోన్నత వ్యక్తి వైయస్ రాజశేఖర రెడ్డి అని పేర్కొన్నారు. తండ్రి అడుగుజాడల్లో యువ నేత వైయస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. తండ్రి ఒక అడుగు ముందుకేస్తే తాను పది అడుగులు వేస్తానని అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. రాజశేఖర రెడ్డి అనుంగ శిష్యుడు మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు అని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబంతోనే తమ కుటుంబం కూడా సుదీర్ఘకాలం వెంట ఉందని అన్నారు. రాజశేఖర్ రెడ్డి చూపిన బాటలోనే తామంతా నడుస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ దేశంలో ఎంతో మంది పాలన చేశారని అయితే వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పాలన వంటి పాలనను ఎవరు చేయలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పెట్టి లక్షలాదిమంది పేదలకు ఆయుష్ పోసిన మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన పాలనలో 74 లక్షల మందికి పెన్షన్లను మంజూరు చేశారని అన్నారు. అద్భుతమైన పాలనా అందించిన మహోనత వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. గాండ్ల తెలుకుల కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ సంకీసభవానిప్రియ, వైయస్సార్ సిపి నాయకులు మహమ్మద్ అరిఫ్, మానే దొరబాబు, కరీం ఖాన్, ఇసుకపల్లి శ్రీనివాస్, గేడి అన్నపూర్ణ రాజు, రేగుళ్ల బాల శ్రీధర్, దుంగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రవణ ఆధ్వర్యంలో ఘనంగా వై.యస్.ఆర్. జన్మదిన కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం సింగవరం గ్రామంలో స్థానిక వై.యస్.ఆర్.సి.పి నాయకుడు అంబటి రవణ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆయన జన్మదినం సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేసి,చదువుకునే పిల్లలకు కావలసిన పెన్నులు,పెన్సిల్,పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంబటి రవణ మాట్లాడుతూ మహా నేత భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ప్రజల హృదయాల్లో సుస్థిరంగా ఉన్నారని అన్నారు.ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిదని ఆయన లాంటి పరిపాలనను మాత్రం ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే చూడగలమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంబటి రవణ ఆయన భార్య అంబటి స్వరూప,అంబటి రవిచంద్ర,అంబటి శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు పులిదిండి వీర నాగేశ్వరావు, మద్రే వీరేంద్ర,నక్కిరిగంటి నాగేశ్వరావు సింగవరం గ్రామస్థులు,గ్రామ పెద్దలు,వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు,యూత్,ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 'ప్రసాద్' పథకం ద్వారా అన్నవరం ఆలయం అభివృద్ధి

## రూ. 25.32 కోట్ల అభివృద్ధి పనులకు వారంలోగా టెండర్లు ఖరారు....
## త్వరలో పనులు ప్రారంభం.. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి...



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** దేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ ప్రదేశాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న' ప్రసాద్' ( పిలిగ్రిమ్ రెజువెంటేషన్ అండ్ స్పిర్చువల్ అగ్మెంటేషన్ డ్రైవ్) పథకం ద్వారా కాకినాడ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులతో ఆలయ పరిసరాల్లో చేపట్టబోయే పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ వచ్చే వారం ఖరారు రానుందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో అన్నవరం ఆలయాన్ని ప్రసాద్ స్కీం ద్వారా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపినా అప్పటి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందన్నారు. ఎన్నికలకు ముందు అప్పటికప్పుడు తూతు మంత్రంగా ప్రతిపాదనలు పంపడంతో కేంద్రం ప్రాజెక్టును పక్కన పెట్టిందన్నారు. ఈ దశలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టెంపుల్ టూరిజం పై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో గత ఏడాది కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను, సంబంధిత శాఖ అధికారులను ప్రత్యేకంగా కలిసి అన్నవరం ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేయడంతో కేంద్రం సానుకూలంగా స్పందించి గత ఏడాది డిసెంబర్ లో ' ప్రసాద్' పథకం ద్వారా రూ. 25.32 కోట్లు మంజూరు చేసిందన్నారు. సాంకేతిక కారణాలతో టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని, వచ్చే వారంలోగా టెండర్లు ఖరారై త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ నిధులతో అన్నవరం కొండపై నూతన అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణం, క్యూ కాంప్లెక్స్ అభివృద్ధి, రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఆలయ పరిసరాల్లో ఈ-వాహనాల ఏర్పాటు, సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం తో పాటు భక్తులు సౌకర్యార్థం మరింత మెరుగ్గా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేసి అందుబాటులో తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## గంజాయి పై ఉక్కుపాదం మోపుతున్న జిల్లా పోలీసు యంత్రాంగం...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** గంజాయి రహిత కాకినాడ జిల్లాయే లక్ష్యంగా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్, ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ సబ్ డివిజన్, అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పాటిల్ దేవరాజ్ మానిష్ వారి పర్యవేక్షణలో కాకినాడ పట్టణంలో గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపేందుకు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహణలో భాగంగా కాకినాడ అర్బన్ వెంకటేశ్వర నగర్ శివారు మద్ది లక్ష్మి కూడా వద్ద కొందరి వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నట్లు సమాచార మేరకు కాకినాడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, త్రీ టౌన్ లా అండ్ ఆర్డర్, పిఎస్, రెవెన్యూ సిబ్బందితో దాడి నిర్వహించగా సుమారు ఐదుగురు వ్యక్తులు ప్లాస్టిక్ సంచుల్లో గంజాయి కలిగి ఉండడాన్ని పోలీసులు గమనించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొనగా సుమారు నాలుగు కేజీల గంజాయి స్వాధీనం పరుచుకుని వారిని అరెస్ట్ చేయడం అయినది . ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు గంజాయి కలిగి ఉన్న అమ్మకము లేదా కొనుగోలు చేసిన, ఎవరైనా గంజాయి సేవించిన, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మూడవ పట్టణ శాంతి భద్రత పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వారు హెచ్చరికలు జారీ చేశారు. ఈ దాడిలో 3 టౌన్ సీఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నల్లమిల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు

**ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించే మహోన్నత వ్యక్తి వై.యస్ రాజశేఖర్ రెడ్డి**

**8వ వార్డులో 200 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ ఎంపీ మార్గాని భరత్**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 8వ వార్డ్ దానవాయిపేట ఫణేంద్ర స్కానింగ్ సమీపాన నల్లమిల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో 200 మంది వృద్ధులకు దుప్పట్లు, జ్యూస్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు,రాష్ట అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పగానే గుర్తొచ్చేవి ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ ,విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్మెంట్ వంటి పథకాలు ప్రజా శ్రేయసు కోసం ఆలోచించే మహోన్నత వ్యక్తి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఈ రోజు ఆయన మనతో లేకపోయినా ఆయనని గుర్తు చేసుకుంటున్నము అంటే ఆయన ప్రజలకి అందించినా సేవలే..భౌతికంగా ఆయన మన మధ్యన లేకపోయిన ఆయన ప్రజలకు కోసం చేసినా సుపరిపాలనా వల్ల రాబోయే తరాలకు కూడా ఆయన పేరు గుర్తుండిపోతాది అని అన్నారు. ఈ కార్యాక్రమంలో ఏపీ స్టేట్ బీసీ గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ సంకిస భవానిప్రియ, అజ్జరపు వాసు, కానుబోయిన సాగర్ ,బీసీ సెల్ అధ్యక్షులు పీత రామకృష్ణ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరగటి దుర్గా, వైఎస్ఆర్సిపి లీడర్ దూలం ప్రసాద్ (శాండీ),మజ్జి అప్పారావు,కాటం రజనీకాంత్, పులి సాగర్, వాలెంటర్ వింగ్ అనంతలక్ష్మి ,కొర్నాని అను యాదవ్,సోషల్ మీడియా రేగుళ్ల శ్రీధర్,సాలా సావిత్రి, పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను పేదవారికి చేరేలా అమలు

## - పేదవారికి రగ్గులు పంపిణీ చేసిన టీ.కే విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంగళవారం ఉదయం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏపీ పేపర్ మిల్ మెయిన్ గేట్ ఎదురుగా గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మనసుల్లో ఎప్పటికీ స్థిరస్థాయిగా ఉండేటట్టు పాలన కొనసాగించి 108 సర్వీస్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి జనరంజక పథకాలను ప్రవేశపెట్టి తూచా తప్పకుండా పేదవారికి చేరేటట్టు అమలు పరచారని, పేదవారు కూడా ఇంజనీర్లు, డాక్టర్లు గా చదువుకునేటట్టు ఫీజు రియంబర్స్మెంట్ పథకం కూడా అమలుపరిచారని అందుకే ఆయన ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిర స్థాయిగా ని లిచిపోయారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తక్షణం విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపాలని, ఆదానితో విద్యుత్ ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి హోదాలో ఈనెల 10వ తారీకు గురువారం నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గోదావరి గట్టున ఉన్న జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ వారి ఆఫీస్ వద్ద దీక్ష చేస్తానని డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ప్రకటించారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పేదవారికి రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ బెజవాడ రంగారావు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జె.టి రామారావు, సిటీ జనరల్ సెక్రటరీ పట్నాల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ అధ్యక్షులు సబేళ్ళ విజయ దుర్గారెడ్డి, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దేవత సుధాకర్, జిల్లా లింగాస్టిక్స్ చైర్మన్ కిషోర్ జైన్, రాజమండ్రి రూరల్ మండలం ప్రెసిడెంట్ డాక్టర్ వీరభద్రరావు, జిల్లా సెక్రటరీ దయ్యాల రాజు, నగర ఎస్సీ సెల్ చైర్మన్ బత్తిని చంద్రరావు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ తోనే 4-శాతం రిజర్వేషన్ తో ముస్లింలు అభివృద్ధి చెందారు

## - డా.రాజశేఖరరెడ్డిని పాలనను కొనియాడిన ముస్లిం నేతలు
## - జాంపేట ఆజాద్ చౌక్ సెంటర్ లో ఘనంగా డాక్టర్ వైఎస్ జయంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జాంపేట ఆజాద్ చౌక్ సెంటర్లో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి హబీబుల్లాఖాన్ మైనార్టీ విభాగం ఆధ్వర్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫూ ల్లా ఖాన్,స్టేట్ అధికార ప్రతినిధి. మీర్జా మౌలాలి,వైసీపీ సీనియర్ నాయకులు నయీం, మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ మాజి డైరెక్టర్ నిజాం,కరీంఖాన్, షబ్బీర్ గౌస్, అల్తాఫ్,రామీజ్, బడాఖాన్, షరీఫ్,రూరల్ నాయకులు ఇబ్రహీం,హమీద్, షట్టర్ బాషా,మీరావలి,కొంతమూరు బాజీ,వలి బాషా,నిసారబ్బాస్, ఫిరోజ,అలీ,ఇస్మాయిల్, ఇబ్రహీం,ఆజాద్ చౌక్ ఆటో స్టాండ్ సోదరులు, రాజమండ్రి రాజమండ్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా హాభిబుల్లా ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ జయంతి వేడుకలకు ముస్లిం మైనారిటీ సోదరులంతా విచ్చేయడం అభినందనీయమని అన్నారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ ఇవ్వడం వలన ముస్లిం లు అభివృద్ధి చెందారని, ప్రతి ఒక్క ముస్లిం డాక్టర్ వై.ఎస్ ఫోటో పెట్టుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. జగన్ కి ప్రతి ఒక్కరు అండగా ఉంటామని ఆయన చెప్పారు. కరీంఖాన్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ మరణించినప్పటికే ఆయన చేసిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాల వలన ప్రతి ఒక్కరి గుండెల్లో గూడుకట్టుకున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం తెచ్చి పేదలందరికీ ఉచిత వైద్యం అందించారని,ఫీజు రీ ఇంబర్స్ మెంట్ ప్రవేశపెట్టి పేద వర్గాల్లో అందరూ ఉన్నత చదువులు చదువుకోడానికి దోహదం చేసారని ఆయన చెప్పారు. ఆయన బాటలోనే జగన్ కూడా ఎన్నో పథకాలు అమలుచేసి మంచి పాలన చేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా ఒక్క చిన్న పథకం కూడా అమలుచేయడం లేదని, మాట్లాడితే డబ్బులు లేవని అంటున్నారని ఆయన వాపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ జగన్ ని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీర్జా మౌలాలి మాట్లాడుతూ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ ఇవ్వడంతో పాటు పేదలకోసం ఎన్నో కార్యక్రమాలు డాక్టర్ వైఎస్ అమలు చేసారని అన్నారు. డా వైఎస్ తనయుడు జగన్ ఇంకో నాలుగు అడుగులు ముందుకు వేసి, మరిన్ని పథకాలు అమలుచేశారని అన్నారు. డాక్టర్ వైఎస్ పథకాలు కొనసాగించడంతో పాటు అమ్మవడి , రైతు భరోసా వంటి పథకాలు జగన్ అమలు చేసారని పేర్కొన్నారు. ఆరిఫుల్ల ఖాన్ మాట్లాడుతూ... ముస్లిములకే కాకుండా ప్రతి వర్గానికి ఉపయోపదే విధంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారని, చరిత్రలో చిరస్థాయిగా డాక్టర్ వైఎస్ నిలుస్తారని అన్నారు. తండ్రి కంటే రెండు అడుగులు ముందే ఉంటానని జగన్ ఎన్నో పథకాలు అమలు చేసి చూపించారని అన్నారు. ఏది చేసినా వైఎస్ కుటుంబానికే చెల్లిందన్నారు.

## జూలై 9 సార్వత్రిక సమ్మె సిపిఎం మద్దతు

**4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి...**

**పని గంటలు పెంచుతూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలి...**

**శ్రమజీవులంతా సమ్మె కు అండగా నిలబడాలి...**

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం నెలకు 26,000రూ. అమలు చేయాలని తదితర డిమాండ్లతో జూలై 9 న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు సిపిఎం కాకినాడ నగర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ 1991 లో నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత ఇప్పటివరకు 21 జాతీయ సమ్మెలు జరిగాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 22 వ జాతీయ సమ్మె మోడీ బిజెపి విధానాలకు గుణపాఠం చెప్పాలన్నారు. 11 కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెకు సంఘీభావంగా సంయుక్త కిసాన్ మోర్చా కూడా గ్రామీణ బంద్ కు పిలుపు ఇవ్వడం కార్మిక కర్షక మైత్రి లో మరో మైలురాయి గా నిలుస్తుందన్నారు. దేశం అభివృద్ధి కావాలంటే భద్రత తో కూడిన ఉపాధి కల్పన, కనీస వేతనాలు అమలు, సంక్షేమం ఉండాలన్నారు. కానీ గత 11 సంవత్సరాలు గా సంపన్నులకు కార్పొరేట్ లకు వరాలు కురిపిస్తూ సామాన్యులపై భారాలు వేస్తున్నారని విమర్శించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని విధానం స్థానంలో 10 గంటల వరకు పని చేయించుకోవచ్చని తీర్మానం చేయడం కార్మిక వర్గానికి తీరని ద్రోహం అని విమర్శించారు. భారత కార్మిక వర్గ పోరాటాలకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. శ్రమజీవులంతా బుధవారం జరుగుతున్న సమ్మె అండగా నిలవాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందని వీరబాబు ఒక ప్రకటన లో తెలిపారు.

## పాన్ షాపులపై పోలీసుల కొరడా...



**కాకినాడ క్రైమ్:విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం టొబాకో ప్రొడక్ట్స్ పై ఐ జి, ఈగల్ టీం, ఏపీ ,వారి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ పర్యవేక్షణలో ఏఎస్పీ సారధ్యంలో కాకినాడ వన్ టౌన్ సీఐ నాగ దుర్గారావు ,సిబ్బందితో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాలేజీలు హాస్టల్స్ స్కూల్స్ కు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ షాప్ లపై వారి సిబ్బందితో దాడి చేసి టొబాకో ప్రొడక్ట్స్ ఖైని గుట్కా తంబాకు మొదలు వాటిని అమ్ముచున్న 15 షాపులపై రైడ్ చేసి వారిపై కోప్టా యాక్ట్ ప్రకారం జరిమానా విధించి వారి వద్ద నుండి సుమారు 15 వేల రూపాయల విలువ గల టొబాకో ప్రొడక్ట్స్ స్వాధీన పరచుకుని వాటిని ధ్వంసం చేయడమైనది ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గుట్కాపై నిషేధం విధించిన నేపథ్యంలో గుట్కాను సమూలంగా రూపుమాపాలన్న లక్ష్యాన్ని పెట్టుకుని .ఇందులో భాగంగానే గుట్కాపై దాడులు కొనసాగించడం జరుగుతుందని. అదేవిధంగా స్కూల్స్ కాలేజీ హాస్టల్ కు 100 మీటర్ల పరిధిలో ఎటువంటి గుట్కా అమ్మకాలను నిర్వహించకూడదని తెలియజేశారు అమ్మిన వేళలా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రం అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ పాలన....

**32 %డ% 26 డివిజన్ సుపరిపాలనలో "తొలి అడుగు "కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 32 మరియు 26 వ డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఏపీని సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని, కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చినట్లు వారే చెబుతున్నారని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే రహీమ్, పలివెల రవి అనంత కుమార్, పంతాడి రాజు, డివిజన్ నాయకులు రిక్కా లక్ష్మి, సంఘాని నాగూర్, ఎండీ అన్సర్, సీరపు రమణారెడ్డి, ఎండీ కరీముల్లా, తోట రెడ్డి, చల్లా వెంకటరమణ, పాలెపు రాజు, రిక్క సత్తిబాబు, పి. ధర్మారావు, వి. దుర్గారావు, మేడ విజయలక్ష్మి, నాగేశ్వరరావు, ఓలేటి సీత, సంఘాని పెద్ద నూకరాజు, రమ్య, ఎండీ బాక్సర్, కొల్లు ప్రకాష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటడం అలవర్చు కోవాలి...

**....కలెక్టర్ షన్మోహన్**



**కాకినాడ జిల్లా, (పెద్దాపురం):విశ్వం వాయిస్ న్యూస్** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం వడ్లమూరు గ్రామంలో మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయితీ పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు చెట్లు ఎంతగానో సహకరిస్తాయన్నారు. దానికి గానూ ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దానిని అనుసరిస్తూ రహదారుల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో ఫలాలనిచ్చే మొక్కలు నాటడం ద్వారా ప్రయోజనం పొందవచ్చునన్నారు. ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో కె శ్రీరమణి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడివో డి శ్రీలలిత, ఎస్ఐ మౌనిక, గ్రామ సర్పంచి, గ్రామ నాయకులు, పంచాయితీ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు

## ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం అందించిన మహెూన్నతుడు వైయస్సార్

**వాంబే గృహాల్లో 96కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత వైయస్సార్**

**6వ వార్డులో వైయస్సార్ కు పూలమాలవేసి నివాళులర్పించిన బురిడీ త్రిమూర్తులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దివంగతనేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా స్థానిక అన్నపూర్ణమ్మపేట 6వ వార్డు డీ.ఎం.హెచ్.స్కూల్ ఎదురుగా ఉన్న వాంబే గృహాల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహమ్ వద్ద ఆయనకు 6వ వార్డు వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాడ సురేష్ ఆధ్వర్యంలో భారీస్థాయిలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ బురిడి త్రిమూర్తులు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జి బురిడి త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 96 వాంబే ఇళ్ళు వచ్చాయని 96కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైయస్సార్, అప్పటి ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావుల వలనే సాధ్యమయ్యిందన్నారు. వైఎస్సార్ వల్లనే 108,104 వాహనాలు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, వైట్ రేషన్ కార్డులు తదితర సేవలు ఎన్నో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఆ సమయంలో ప్రజలకు సువర్ణ యుగం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్చూరి సుబ్బారావు, ఉప్పిడి రాజు, ఓదూరి బంగారి, కింతాడ రవి, ఇంద్ర, కుమారి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని వెల్లడించిన ఎంపీ హరీష్, బుచ్చిబాబు




**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధుల నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు అయినట్లు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం కెనరా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సత్యనారాయణ రాజు తో ఎమ్మెల్యే సుబ్బరాజు తో కలిసి సమావేశం అయ్యామన్నారు. ఈ సమావేశంలో ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి వివరించామని కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగిందని ఆయన స్పందించి తక్షణమే కోటి రూపాయల సి ఎస్ ఆర్ నిధులను మంజూరు చేశారని తెలిపారు. దీనిపై మంగళవారం కెనరా బ్యాంకు రీజినల్ అధికారి గణేష్,ఎమ్మెల్యే బుచ్చిబాబుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. పూర్తి స్థాయిలో కళాశాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ ప్రోగ్రామ్ లో భాగంగా.. కిరాణా అండ్ షాప్ లలో తనిఖీలు..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నతాధికారులు ఉత్తర్వుల ప్రకారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ అనే ప్రోగ్రామ్ అమలాపురం రూరల్ ఎస్.ఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా స్కూల్స్ కాలేజెస్ లకు 100 మీటర్ లు పరిధి లోపల టొబాకో ప్రొడక్షన్ విక్రాయాల నిర్వహించే పాన్ షాపు మరియు కిరణా షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించి సదరు షాపు యజమానులకు ఫైన్ లు విధించడం జరిగింది.

## శ్రీకృష్ణ ఆధ్వర్యంలో రక్తదానం...




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండపేట నియోజకవర్గ అధ్యక్షుడు చోడే శ్రీకృష్ణ ఆధ్వర్యంలో 30 మంది రక్తదానం చేశారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాష్ మంగళవారం రామచంద్రపురంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి శ్రీకృష్ణ నేతృత్వంలో మండపేట నుంచి పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. తొలుత మండపేటలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని మహానేతకు నివాళులర్పించిన అనంతరం వీరంతా రామచంద్రపురం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలే ప్రాణంగా పేదల అభ్యున్నతికి దివంగత వైఎస్ఆర్ చేసిన కృషి, పేదల పట్ల ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చిరస్థాయిలో నిలిచిపోయాయని అన్నారు అనంతరం రక్తదానం ప్రాధాన్యత గురించి శ్రీకృష్ణ వివరించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన శ్రీకృష్ణను సూర్యప్రకాష్ అభినందించారు.

## డా.వైఎస్ఆర్ తో మరపురాని జ్ఞాపకాలెన్నో జయంతి సభలో నెమరువేసుకున్న ఉండవల్లి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కలిసినా,మాట్లాడినా అదొక మరపురాని జ్ఞాపకంగా అందరికీ మిగిలిపోతుందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్ అన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ ని పాలించిన సీఎం లలో డాక్టర్ వైఎస్ ని ఎవరూ మర్చిపోలేరని, హ్యూమన్ టచ్ గల సీఎం డా వైఎస్ అని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక ప్రకాశం నగర్ రౌండ్ పార్క్ దగ్గర ధర్మంచర హాలుపైన బుక్ బ్యాంకులో మంగళవారం ఉదయం సమావేశం నిర్వహించారు. డా వైఎస్ చిత్రపటానికి భక్త్యంజలి ఘటించారు. ఈసందర్భంగా ఉండవల్లి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ తో గల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ చాలామందికి డాక్టర్ వైఎస్ తో మరిచిపోలేని అనుబంధం ఉందన్నారు. అంతటి బలమైన ముద్ర అందరి మనస్సులో డాక్టర్ వైఎస్ వేసుకున్నారన్నారు. 1991లో డా వైఎస్ ఎంపీగా ఉండగా కలుసుకోడానికి ఢిల్లీ వెళ్లిన సందర్భంలో నాకు చలికోటు లేకపోవడాన్ని గమనించి, అప్పటికప్పుడు మార్కెట్ కి తీసుకెళ్లి చలికోటు కొనిపించారు. అంతేకాదు, వడదెబ్బ కొడితే ఎలా ఉంటుందో, శీతల దెబ్బ కూడా అంతేనని విడమరిచి చెప్పారు. ఇలా ఎదుటి మనిషి ఇబ్బందిని ముందే గమనించే హ్యూమన్ టచ్ డాక్టర్ వైఎస్ లో ఉంది. మరో సందర్భంలో మా అమ్మగారితో డాక్టర్ వైఎస్ ఐదు నిముషాలు మాట్లాడి, మీ అమ్మతో మాట్లాడితే , మా అమ్మతో మాట్లాడినట్లు ఉంది అన్నారు. ఇలాంటివెన్నో మరిచిపోలేని జ్ఞాపకాలు ఉన్నాయి' అని ఉండవల్లి ప్రస్తావించారు. ప్రతి జిల్లాలో పదేసిమంది నాయకులతో డాక్టర్ వైఎస్ కి చాలా దగ్గర చనువు ఉందని, అయితే ఆయన అధికార నివాసంలో డాక్టర్ కెవిపితో పాటు తనకు ఉండే అవకాశం దక్కడం మరిచిపోలేనిది ఉండవల్లి అన్నారు. ఇందిరాగాంధీ పేదప్రజల గుండెల్లో ఎలా నిలిచిపోయారో , డాక్టర్ వైఎస్ కూడా అలాగే నిలిచేవుంటారని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ తాను శాసనసభ్యునిగా ఉండగా ఉండవల్లి అరుణ కుమార్, జక్కంపూడి రామమోహన్ రావు ల సహకారంతో ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలు చేసామంటే అందుకు డాక్టర్ వైఎస్ పూర్తిగా సహకరించడమే కారణమని అన్నారు. నల్లా ఛానల్ కి నిధులు వచ్చినా, పేదలకోసం వందెకరాల స్థలం అందునా 36ఎకరాలు ఎండోమెంట్ స్థలాన్ని సేకరించినా, గామన్ బ్రిడ్జి , ఆర్టీసీ స్థలంలో వర్షపు నీటి నిల్వ కోసం చెరువు తవ్వినా, జాంపేట రైలు వంతెన .. ఇలా ఏది అడిగినా ఓ ఎస్ అంటూ డాక్టర్ వైఎస్ ధైర్యంగా ఒకే చేసారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఛాంబర్ పూర్వాధ్యక్షుడు అశోక్ కుమార్ జైన్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చి, ఎంతోమంది ప్రాణాలు నిలబెట్టడం ద్వారా దేవుడు అయ్యారని కీర్తించారు. ఇది ప్రత్యక్షంగా చూశానని ఆయన ఆసుపత్రిలో చూసిన ఘటనలను ప్రస్తావించారు. అది నిజమని నమ్మితే ముందూ వెనక చూడకుండా ధైర్యంగా చేయగల ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, డాక్టర్ వైఎస్ నిలిచిపోతారని అన్నారు. వస్త్ర వ్యాపారులకు ఇబ్బందిగా ఉన్న ఆర్డినెన్స్ ని క్షణాల్లో తొలగించిన ఘనత ఎన్టీఆర్ దని, అలాగే మెడప్ టాక్స్ వలన ఇబ్బంది గమనించి రద్దుచేసి ఘనత డాక్టర్ వైఎస్ దని ఆయన ప్రస్తావించారు. డాక్టర్ వైఎస్ కారణజన్ముడని అన్నారు. నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రణయోధుడు, పోరాట యోధుడని కీర్తించారు. డాక్టర్ వైఎస్ తో గల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఒకటి రెండు సంఘటనలను ప్రస్తావించారు. పాత్రికేయుడు వి ఎస్ ఎస్ కృష్ణకుమార్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డిలో మానవీయ కోణం ఉందన్నారు. బెజవాడ రంగారావు మాట్లాడుతూ, కార్యకర్తలకు డాక్టర్ వైఎస్ ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మరువలేనిదన్నారు. పెదిరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యరక కులానికి గుర్తింపు, పదవులు కూడా డాక్టర్ వైఎస్ కారణంగానే వచ్చాయని గుర్తుచేసుకున్నారు. ప్రసాదుల హరినాథ్, పసుపులేటి కృష్ణ, ఎల్ వెంకటేశ్వరరావు, కె. ఎల్. భాస్కర్, వాకచర్ల కృష్ణ, వేలూరి శరత్, అందనాపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వైఎస్ జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ వీడియో ప్రదర్శన జరిగింది.

## పసలపూడి,కూర్మాపురం గ్రామాల్లో "పొలం పిలుస్తుంది"



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం పసలపూడి, కూర్మాపురం గ్రామాలలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్ కుమార్ రైతులతో కొన్ని విషయాలను చర్చించారు,వరిలో ఎండుఆకు తెగులు ఎక్కువగా ఇబ్బంది పెడుతుందని రైతులు వ్యవసాయ అధికారికి తెలుపగా, వరి పంటలో ఎండుఆకు తెగులు సూచనలు కనిపించినప్పుడు యూరియా వాడకం తగ్గించాలని, ఎకరానికి 1కేజి చొప్పున సూడోమోనాస్ పిచికారీ చేస్తే సమస్య తగ్గుముఖం పడుతుందని సూచించారు, కార్యక్రమంలో ఎక్కువమంది కౌలు రైతులు పాల్గొనగా, సొంత భూమిలేని రైతులు కౌలు రైతు కార్డు పొంది పంట నమోదు చేసుకుంటే అన్నదాత సుఖీభవ పథకం వర్తించే అవకాశం ఉందన్నారు,పంట భీమా పథకం కోసం భూమి ఉన్న గ్రామంలో రైతు సేవా కేంద్రంను సంప్రదించి పంట ధృవీకరణ పత్రం పొందాలని తద్వారా పంట రుణం తీసుకోని రైతుల పొలం విస్తీర్ణం మొత్తం పంట భీమా చేసుకోవచ్చు అని, పంట రుణం తీసుకున్న రైతులకు పంట ధృవీకరణ పత్రం ప్రస్తుతం అవసరం లేదని తెలిపారు. వేసవిలో అదనపు పంటగా అపరాల ను సాగుచేసిన రైతులు మాట్లాడుతూ ,మిశ్రమ విత్తనాలు (పి.ఎమ్.డి.ఎస్ కిట్లు) వేసవిలో సాగు చేసిన తరువాత రసాయన ఎరువుల వాడకం తగ్గిందని, రైతు కడలి వీర్రాజు వ్యవసాయ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పసలపూడి రైతులు నల్లమిల్లి ఆదిరెడ్డి, మల్లిడి అమర్నాథ్ రెడ్డి, కూర్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మతుకుమిల్లి భాస్కరరావు గ్రామ నాయకులు ముత్యాల చిన్నబ్బు,ఇతర రైతులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో గంటల వ్యవధిలో మిస్సింగ్ కేస్ ను చేదించిన అంగర పోలీస్

**ఇద్దరు మైనర్ బాలికలను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత...**

**సీఐ దొరరాజు వారి బృందాన్ని ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎస్పీ బి కృష్ణారావు...**



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** కేవలం నాలుగు గంటల్లో 14 ఏళ్ల ఇద్దరు మైనర్ బాలికలను పట్టుకొని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన అంగర పోలీసుల సేవలు ప్రశంసనీయమని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు అన్నారు. పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ కృష్ణారావు మీడియా సమావేశం నిర్వహించి ఈ కేసు చేదనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కపిలేశ్వరపురం మండలంలోని అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికలు కనిపించడం లేదని తల్లి తండ్రులు చేసిన ఫిర్యాదుపై మిస్సింగ్ కేసు నమోదు చేసిన మరుక్షణమే దర్యాప్తు ముమ్మరం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి, కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే 14 ఏళ్ల ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించి వారిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు తీసుకువచ్చారని తెలిపారు. ఈ ఘటనలో బాధిత కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. దీంతో తల్లితండ్రుల ఆవేదనను అర్థం చేసుకుని ఈ కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నట్టు తెలిపారు. అధునాతన సాంకేతికత, సమాచార సేకరణ సమన్వయం ద్వారా క్లూస్ ట్రేస్ చేసి, ఆ బాలికలను తక్కువ సమయంలోనే గుర్తించినట్టు చెప్పారు. తమ బిడ్డలను సురక్షితంగా ఇంటికి తీసుకువచ్చి అప్పగించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి బాలికల తల్లిదండ్రులు, బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాల ఆనందం, నిస్సహాయత తొలగి ముఖాలపై చిరునవ్వు చేరింది. కేసును గంటల వ్యవధిలోనే ఛేదించిన రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, ట్రైనీ డీఎస్పీ పీ ప్రదీప్తి, సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ దొరరాజు, అంగర ఎస్సై వీ కిషోర్ లను, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ తరహా ఘటనలపై తక్షణమే స్పందించడం పోలీసులుగా తమ కర్తవ్యం అన్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి బాలికలను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన అధికారుల సేవలను ఆయన ప్రశంసించారు.

## కందికుప్ప గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దాట్ల

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి నరసాపురం నియోజకవర్గం పరిశీలకులు గుత్తుల సాయి**



**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక నియోజకవర్గం కాట్రేనికోన మండలం క్లస్టర్ 5 పరిధిలో కందికుప్ప బూత్ లలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి ప్రజా సమస్యలు తెలుసుకుని మై టిడిపి యాప్ లో ప్రజా సమస్యలు అప్లోడ్ చేసి సీఎండాష్ బోర్డుకి పంపించి అనంతరం ఎన్ ఆర్ జి ఎస్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు, కాట్రేనికోన మండలం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఇంచార్జ్ గుత్తుల సాయి, రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, కాట్రేనికోన మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ 4 ఇంచార్జ్ నడింపల్లి సుబ్బరాజు, డీసి ఆకాశం శ్రీనివాస్, క్లస్టర్ 5 ఇంచార్జ్ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పల్లంకుర్రు యూనిట్ ఇంచార్జ్ వెంట్రు సుధీర్, జిల్లా బి.సి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, గెడ్డం అరుణ్,పల్లంకుర్రు మాజీ సర్పంచ్ ఇసుకపట్ల అమ్మాజీ రాంబాబు, జనసేన సీనియర్ నాయకులు నూకల మూర్తి, నూకల దుర్గబాబు,ఇసుకపట్ల వెంకటరమణ,వనచర్ల నాగేశ్వర రావు, విత్తనాల జయభార్గవ్, బళ్ళ కుమార్,గువ్వాల సత్తిబాబు, నూకల మోహన్, గుద్దటి మంగారావు, బరువు ధనబాబు, కసిరెడ్డి సుధీర్, ఇసుకపట్ల సురేష్, బోయిడి నాగార్జున సాగర్,మట్టా శ్రీను, గంటి నాని, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్లుగా వియ్యంకులు..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు, స్వయానా వియ్యంకులు అయిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లవరం మండలం కొమరగిరిపట్నం మెట్ల రామ్మూర్తి సొసైటీకి చైర్మన్‌గాను..అమలాపురం పట్టణానికి చెందిన అల్లాడ శరత్ బాబు అమలాపురం కళా వెంకటరావు సొసైటీ అధ్యక్షుడిగాను ఒకేరోజు నియమితులయ్యారు. వీరి నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు మంగళవారం జారీ అయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు వారికి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీరిరువురు సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శాకాంబరి అలంకారంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆషాడమాసం సందర్భంగా మంగళవారం శాకాంబరి అలంకారంలో అలంకరించారు. అమ్మవారితోపాటు ఆలయ ముఖ మండపాన్ని కూడా వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు స్థానిక గాంధీ సెంటర్ నుండి బయలుదేరి చీర సారే తో మెయిన్ రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి సారె సమర్పించారు ఈ కార్యక్రమంలో వందలాది మహిళలు పాల్గొనగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది అనంతరం రాత్రి అన్న సమారాధన జరుగనున్నది ఆయా కార్యక్రమాలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి , కార్యదర్శి నంబూరు నరేష్, కోశాధికారి కొమ్మూరి వేంకటాచల ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన్న వీరన్న, కో చైర్మన్లు పచ్చిగోళ్ళ సోమరాజు, నూలు శ్రీనివాస్, ముఖ్య సలహాదారు వరదా సూరిబాబు, సింగంశెట్టి కుమార్, శ్రీకాకోలపు రాంపండు, తదితరులు వారి వారి సేవలను అందించారు.

## కళాశాల ఎదురుగా పొగాకు ఉత్పత్తుల విక్రయం.

**అమలాపురం పోలీసుల దాడి.**

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిషిద్ధం అయినప్పటికీ, ఈ నియమాన్ని ఉల్లంఘిస్తూ అమ్మకాలు చేస్తున్న పాన్ షాపుపై అమలాపురం పోలీసులు మంగళవారం దాడి చేశారు. పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాల, వాగ్దేవి స్కూల్ ఎదురుగా ఉన్న పాన్ షాపులలో విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న సమాచారం అందడంతో, సీఐ పి. వీరబాబు నేతృత్వంలో పోలీసులు షాపుపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్కా, ఖైనీ, సిగరెట్లు తదితర నిషిద్ధ పదార్థాలు స్వాధీనం చేసుకుని జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ఇలాంటి దాడులు కొనసాగుతాయని వారు హెచ్చరించారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
అల్లూరి సీతారామరాజు జిల్లా ఎడిషన్
బుధవారం 9 జూలై 2025
www.viswamvoice.com


# తునికాకు సేకరణ డబ్బులు తక్షణమే చెల్లించాలి

**సిపిఎం పార్టీ డిమాండ్**

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఈ సంవత్సరం ఏప్రిల్, మే, నెలలలో చింతూరు డివిజన్ వ్యాప్తంగా తునికాకు కార్మికులు ఆకు సేకరణ సేకరించి రెండు నెలలు పూర్తయిన నేటికీ డబ్బులు చెల్లించకపోవడం ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి అని తక్షణమే తునికాకు కార్మికులకు ఆకు సేకరణకు డబ్బులు చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ డిమాండ్ చేశారు మంగళవారం నాడు చింతూరు సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ మాట్లాడుతూ తునికాకు కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు గిరిజనేతరులకు రెండవ పంటగా ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న తునికాకు సేకరణను మరియు కార్మికులకు డబ్బులు చెల్లించే విధానంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని ఈ ఏడాది ఏప్రిల్, మే, నెలలో తునికాకు సేకరణ సేపటి రెండు నెలలు పూర్తయిన కార్మికులకు కట్టకు ప్రభుత్వం చెల్లించే 3 90, పైసలు చెల్లించే డబ్బులను నేటికీ కార్మికులకు అందించలేదని తునికాకు కాంట్రాక్టర్లు తమ సుమికాకు సేకరణ కల్ల ల



వద్ద చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారంగా వారి డబ్బులు వారి చెల్లించారు కానీ ప్రభుత్వం చెల్లించవలసిన డబ్బులు మాత్రం చెల్లించకపోవడం కార్మికులను ఆందోళనకు గురిచేస్తుంది, కార్మికులు తమ వ్యక్తిగత కుటుంబ అవసరాల కోసం పని చేస్తే తునికాకు కల్లాల వద్ద చెల్లించవలసినటువంటి డబ్బులను రెండు మూడు నెలల నుండి ఎందుకు చెల్లించడం లేదని కాంట్రాక్టుల వద్ద నుండి రాయల్టీ పేరు మీద కట్టించుకున్న డబ్బులు ఏమవుతున్నాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు అంతేకాకుండా 2012 నుండి తునికాకు బోనస్ డబ్బులు పెండింగ్ ఉన్నాయని కంటితోడుగా 2021 బోనస్ మాత్రమే చెల్లించారని కార్మికుల కష్టా జీతాన్ని తునిగాకు బోనస్ను తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఏప్రిల్ మే మాషాలలో మండుటెండలో, వడదెబ్బలు, అనారోగ్యాలను మరియు అడవి జంతువుల భయాందోళన మధ్య ప్రజానీకం తునికాకు సేకరిస్తే కాంట్రాక్టర్ల వద్ద నుండి రాయల్టీ పేరు మీద డబ్బులు తీసుకుని ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ఈ విషయంపై ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అంతేకాకుండా తునికాకు సేకరణ గాని టెండర్లు గాని నిర్లక్ష్యం ఫలితంగా కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని రాబోయే రోజుల్లో తునిక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తునికకు డబ్బులు చెల్లించకపోతే డివిజన్ డిఎఫ్ఓ కార్యాలయాన్ని స్థానిక ఐటిడిఏ ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, పత్రా రమేష్, వీరబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా పూర్తి చేసుకున్న సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ మంగళవారం చింతూరులో ఎస్టి కాలనీలో పర్యటించారు డోర్ టు డోర్ భాగంగా ఎస్టీ కాలనీలో కొలువు అయిన ముత్యలమ్మ గుడి వద్ద సాంప్రదాయంగా కొబ్బరికాయ కొట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు దానిలో భాగంగా ఎస్టీ కాలనీలో బీసీ కాలనీలో రోడ్లు బాగాలేదని ప్రజలు తెలిపారు మరియు పోలవరం నిర్వాసితులు సమస్యలు తెలపగా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానే హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలకు 4000 పెన్షన్ వస్తుందో లేదో పెన్షన్ దారులను అడిగి తెలుసుకున్నారు అలాగే ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు అతి త్వరలో రైతు భరోసా గా రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందాన్నది.. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది ఉంటే ఎంతమందికి 13 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందని జమ కాని వారు సచివాలయం లో ఫిర్యాదు చేసిన వారందరికీ పదో తేదీ నుంచి తల్లి ఎకౌంట్లో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇల్ల చిన్నారెడ్డి, జమాల్ ఖాన్,జహంగీర్, ఆసిఫ్,శీలం తమయ్య,సురేష్ చౌదరి నరసింహారావు, కట్ట శంకర్, శ్రీరామ్ రెడ్డి, బాలకృష్ణ, సత్యవతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడు మధుసూదన్ రావు భార్య ను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అనారోగ్య కారణాలతో ఇటీవల చనిపోయిన చింతూరు సీనియర్ తెలుగుదేశం నాయకుడు తివారి మధుసూదన్ రావు భార్యను రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది తెలుగుదేశం పార్టీ మధుసూదన్ రావు భార్య కు అండగా ఉంటుందని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, జమాల్ ఖాన్ జహంగీర్ ఆసిఫ్ శ్రీరామ్ రెడ్డి కట్ట శంకర్, సురేష్ చౌదరి నరసింహారావు తదితరులు ఉన్నారు

## పశు వైద్యులు ఈదల శ్రీనివాస్ మృతి



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్ :-** వెటర్నరీ ఏపి నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, ఆలమూరు మండలం పినపల్ల గ్రామీణ పశు వైద్యాధికారి ఈదల శ్రీనివాస్(61) మంగళవారం మృతి చెందారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో రాజమహేంద్రవరం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. శ్రీనివాస్ మండల పరిధిలో జొన్నాడ, గమ్మిలేరు, మూలస్థాన అగ్రహారం, పినపల్ల, మడికి, చింతలూరు గ్రామాల్లో సుదీర్ఘ కాలం పాటు పనిచేసే రైతుల నుంచి విశేష గుర్తింపు పొందారు. ఆయన పశువులకు చికిత్స అందించడంలో అందరి మన్ననలను అందుకున్నారు. అంతేకాదు ఆయన పని చేసే చోట సంబంధిత గ్రామీణ పశువైద్యశాలలను దాతల సహకారంతో అభివృద్ధిపరిచి తనదైన ముద్ర వేసుకున్నారు.అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహణకు ముందుండే వారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ మృతి పట్ల కొత్తపేట,మండపేట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు తదితర నేతలు,ఆలమూరు, మండపేట పశు సంవర్ధక శాఖ ఎడి లు డాక్టర్ అనిత,డాక్టర్ రామకృష్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకల వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలు వైసిపి శ్రేణులు



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్ ):-** వైఎస్ రాజశేఖర రెడ్డి వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమని, రాజకీయాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడిన వారిలో వైఎస్సార్ది మొదటి స్థానమని కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆలమూరు బస్టాండ్ సెంటర్, చెముడులంక, మడికి గ్రామాల్లో జాతీయ రహదారి చెంతన ఏర్పాటు చేసిన వైయస్సార్ నిలువెత్తు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రయత్నించేవారని, వివిధ సందర్భాల్లో రాజకీయ ప్రత్యర్థులు ఎదురైనప్పుడు నవ్వుతూ ఆప్యాయతతో పలకరించేవారన్నారు. ప్రజల జీవితాల్లో ఎన్నో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ప్రజా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడాయనని, రాజకీయాల్లో ప్రవేశించినప్పటి నుంచి అంతిమ ఘడియల వరకూ ఓటమి ఎరుగని నేతని, తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్గా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న వైఎస్సార్ 2004 మే 14న తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, ఉచిత విద్యుత్, పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిల రద్దుపై తొలి, మలి సంతకాలు చేశారని, అది మొదలు ఎన్నో ప్రజా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టి అమలు జరిపారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటివి ఆయనను చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోరాటి సీత మహాలక్ష్మి, ఎన్ లావణ్య కుమార్ రాజా, పడమట రాంబాబు, ఉండ్రాజపు చిన్న, ఉండ్రాసపు సుందర విజయం, రావాడ సత్తిబాబు, ఆకుల పండు, వాసంశెట్టి దుర్గాభవాని, కంచుమర్తి బాబులు, కొత్తపల్లి శ్రీను, నాయుడు ప్రసాద్, సింగిరెడ్డి వీరబాబు, బుడ్డిగ వీర వెంకట్రావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు.



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అమలాపురం నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఘనంగా నివాళులర్పించారు. అమలాపురం రూరల్ మండలంలోని పేరూరు విశ్వేశ్వర అగ్రహారంలో మరియు అల్లవరం మండలంలోని కోడూరుపాడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాల్లో అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డా. పినిపే శ్రీకాంత్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ పాల్గొన్నారు. వైద్య సేవలలో కొత్త దారులు చూపిన ప్రజానాయకుడిగా వైఎస్సార్ సేవలను వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండపేటలో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ప్రజా సంక్షేమ నాయకుడిగా, సంస్కరణల రూపశిల్పిగా చిరస్థాయిగా నిలిచిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మండపేటలోని రాజరత్న జంక్షన్లో ఘనంగా జరిగాయి. 28వ వార్డు కౌన్సిలర్ మెండు భవాని, మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, రెడ్డి రాజబాబు, కర్రి పాపారాయుడు లు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ దుర్గారాణి మండపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను సందర్శించి, వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు అనంతరం ఆదర్శ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థలో %శ్రీ%నిరుపేదలకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్స్ నీలం దుర్గా, మెండు బాపిరాజు, మారిశెట్టి సత్యనారాయణ, మందపల్లి రవి, జిన్నూరి సాయిబాబా, యర్రగుంట అయ్యప్ప, ఆలీఖాన్ బాబా, కుడిపూడి రాంబాబు, యువజన విభాగం కన్వీనర్ చోడే శ్రీకృష్ణ, ముక్కా దాలయ్య, సాధనాల శివ భగవాన్, శెట్టి నాగేశ్వరరావు, జొన్నపల్లి సత్తిబాబు, కనికెళ్ళ పల్లవి ప్రసాద్, పలివెల సుధాకర్, సూరంపూడి సత్యప్రసాద్, ముమ్మిడివరపు బాపిరాజు, పెంకే గంగాధర్, వెంకట్రావు, సన్మాల ధనరాజు, ఈలీ తాతాజీ, కొడమంచలి భాస్కర్, వల్లూరు రామకృష్ణ, రామోజీ కృష్ణ, పోలమాల సత్తిబాబు, మిరాభి, దుగ్గిరాల రాంబాబు, రెడ్డి రత్తయ్య, తణుకు అశోక్, యేర్నేని సత్యం, వీరెల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు, పౌరులకు అందించడంలో అధికారులు పురోగతి సాధించాలి



**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూలై** ప్రభుత్వ సేవలు పౌరులకు అందించడంలో సంతృప్తి స్థాయిలలో పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి అన్నారు. మంగళవారం అమరావతి నుండి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి మరియు కార్యదర్శి ఎన్ ప్రభాకర్ రెడ్డిలు వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి అందరికీ ఇల్లు భూముల క్రమబద్ధీకరణ- 2025, గృహాల మంజూరు కై దరఖాస్తు చేసిన లబ్ధి దారుల కుల ధ్రువీకరణ పత్రాలు విచారణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన వినతుల పురోగతి సంతృప్తి స్థాయిలు పెంపుదల అంశాల పురోగ తిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు బరియల్ గ్రౌండ్స్ లేని గ్రామాలలో నిర్మాణానికి రాబోయే మూడు సంవ త్సరాలలో చర్యలు తీసు కోవాలన్నారు. ప్రభుత్వ సేవలను ప్రతి అంశం పట్ల సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలని ఆదేశించారు ఇప్పటికే ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సంతృప్తి స్థాయిలు తక్కువగా ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు గ్రామ సచివాలయాల ద్వారా పాజిటివ్ నెగిటివ్ అంశాల ను విశ్లేషించి ప్రజల సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలని ఆదే శించారు. ఆర్ ఓ ఆర్ ముటేషన్లు, వన్ బి , పట్టా దారు పాస్ పుస్తకాలు జారీ, అంశాలలో ఆశించిన పురోగ తి లేదని మెరుగుపరచాల న్నారన్నారు.ప్రభుత్వ సూచనలకు అను గుణంగా పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారానికై మెరుగైన పనితీరు కనపరి చి రిటైర్మెంట్ అయిన తాహ సిల్దార్, ఉప తాహసి ల్దార్లను నియమించుకొని వారికున్న అనుభవం సలహాలు సూచనలతో పూర్తిస్థాయిలో అర్జీలపై విచారిస్తూ నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలను చేరుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన సమ స్యల పరిష్కారానికి ఇదేవి ధంగా చర్యలు గైకొంటూ మోడల్ రోల్ పోషించాల న్నారు. ఎల్పీఎంలు విభజన జరగని మూలంగా అన్న దాత సుఖీభవ తల్లికి వందనం పథకాల అమలు లో తిరస్కరణ గురైన లబ్ధిదారులకు మరల దరఖాస్తులను విచారించి విభజన ప్రక్రియ నిర్వహించి అర్హులకు ఒక అవకాశాన్ని ఇవ్వాలన్నారు. ప్రతి అంశాన్ని పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకుని వెళ్లి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు బేసిక్ రికార్డు ఆధారంగా భూ పరిపాలన ఫిర్యాదులను పరిష్కారానికి చర్యలు గైకొనాలన్నారు. వివిధ అంశాలపై మండ లాల వారీగా కార్యా చరణ ప్రణాళికలు రూపొందించు కొని అందరూ ముందుకు సాగాలన్నారు. భూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్నారు గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాల్యుయేషన్, గ్రామ సభలు నిర్వహణ తర్టి నోటిఫికేషన్ పిఓఎల్ఆర్ జారీ ఫైనల్ నోటిఫికేషన్ జారీ అంశాలను పార దర్శకంగా నిర్వహించి భవిష్యత్ తరాలకు వివాదరహిత భూములను డిజిటల్ రూపంలో అందిం చేందుకు చర్యలు గైకొనాల న్నారు. హైలెట్ రీ సర్వే, రెండవసారి సర్వేలను నిర్దేశిత కాలవ్యవధులను పూర్తి చేయాలన్నారు. ప్రతి అంశానికి ప్లాన్ ఆఫ్ యాక్షన్ అనేది చాలా ముఖ్యమని ఆ ప్రకారం ఫైనల్ నోటిఫి కేషన్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్పీఎంలు విభజించి క్రాస్ ఇన్సూరెన్స్ బుక్ చేయించాలని ఆదే శించారు ఎల్పీఎంల విభజన అంశాలపై ప్రాపర్ గా దృష్టి సారించి విభజిస్తూ అర్హులందరికీ న్యాయం చేకూర్చాలని అన్నారు అందరికీ ఇళ్లు కార్యక్ర మంలో భాగంగా లబ్ధిదా రుల కుల ధ్రువీకరణ పై విచారించాలని ఆదేశిం చారు. త్వరలో డిజిటల్ పాస్ పుస్తకాలు వస్తాయని పాత పాస్ పుస్తకాలను తీసుకుని కొత్త వాటిని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూ యజ మాన్యాలకు అందించాల్సి ఉంటుందన్నారు. రెగ్యులర్గా భూ పరిపాలన రీ సర్వే అంశాలపై మండల స్థాయి నుండి సమీక్షిస్తూ ఆశించిన పురోగతిని తీసుకుని రావా లన్నారు. 706 లేఔట్లలో ఖాళీగా ఉన్న ప్లాట్లను గుర్తించి అర్హులకు అందిం చాలన్నారు

## రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన నేత వైయస్ఆర్

పేద ప్రజల మన్ననలు పంపిన మహానాయకుడు వైయస్సార్

గ్రామ సర్పంచ్ ఆరిఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాయవరం మండలం ,సోమేశ్వరం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ ఆరిఫ్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, తొలుత వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలకు పంచారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆరిఫ్ మాట్లాడుతూ పేద ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు వైయస్ రాజశేఖరరెడ్డి అని, పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,108 వాహనం, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో, పేద ప్రజల ప్రతి ఇంటిని సంక్షేమంతో నింపిన ఘనత వైయస్ రాజశేఖరరెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరం గ్రామ సర్పంచ్ శాకా ఆదినారాయణ, ఎంపీటీసీ కాళ్ల అప్పారావు, పిఎసిఎస్ నల్లమిల్లి వీర రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి తోట వెంకటరావు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు వినుకోటి ప్రకాష్, గుత్తి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు

## పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్**

**కోరుట్ల :** పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనను ఎవరు మర్చిపోలేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పట్టణంలోని జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, రైతు రుణమాఫీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యుత్ రంగం రోడ్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చారని కొనియాడారు ఆయన 29 సంవత్సరాలకే అసెంబ్లీలో పులివెందుల నుండి అడుగుపెట్టారని 1983లో అంటే కేవలం 35 సంవత్సరాల వయసుగల ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాయకుడుగా చరిత్ర సృష్టించాలన్నారు.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తాను మాత్రం పదవిలోనే కొనసాగాడని కొనియాడారు. 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించి ముఖ్యమంత్రిగా పదవి

## టూరిజం పాయింట్ల అభివృద్ధికి టెండర్లు పిలిచిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూలై** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికై గోదావరి నది తీరం వెంబడి ఆరు అడ్వెంచర్ టూరిజం పాయింట్ల అభివృద్ధికి టెండర్లు పిలవడం జరి గిందని జిల్లా కలెక్టర్ ఆర్ మ హేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ పర్యాటక రంగ మరియు అడ్వెంచర్ టూరిజం ఏజెన్సీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించి టెండర్ ప్రతి పాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి తీ రం వెంబడి దిండి గ్రామంలో మూడు పాయింట్లు దిండి-అంతర్వేది మధ్య ఒక పా యింట్ను అంతర్వేదిలో ఒక పాయింట్ ఆత్రేయపురంలో మరొక పాయింటును ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క పాయింట్లలో ఏజెన్సీలు వాటర్ యాక్టివిటీ అడ్వెంచర్ కార్యక్రమాల విధివిధానాలపై సమగ్ర ప్రతిపాదనల అంచనా వ్యయాలతో నివేదిక రూపొం దించుకొని ఈ నెల 15వ తేదీన హాజరు కావాలని ఆయన ఆదేశించారు. సీ ప్లేన్ మరియు బోటింగ్ ఆక్టివిటీ వంటి అడ్వెంచర్ యాక్టివిటీలపై మూడు ఏజెన్సీలు స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు అడ్వెంచర్ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా స్టాండర్డ్ ఆఫ్ ఆపరేషన్, మరియు సెక్యూరిటీ పరంగా తీసుకునే భద్రతా ప్రామాణిక చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వపరంగా అవసర మైన భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలతో కూడిన, కార్యాచరణ ప్రణా ళికలు గూర్చి కూడా నివేదికలను పొందుపరచాల న్నారు. ఫ్రీక్ అవుట్ ఏజెన్సీ దిండిలో మూడు పాయింట్లను ఎంపిక చేసిందన్నారు. ఆత్రేయపురం శివ శంకర వాటర్ స్పోర్ట్స్ వారు ఆత్రేయపురంలో ఒక పాయింట్ను, అంతర్వేది బోటింగ్ వారు ఒక పాయింట్ను ఎంపిక చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరి పాలనాధికారి కే కాశీ విశ్వే శ్వరరావు, మూడు కంపెనీల ప్రతినిధులు పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు పవన్ కుమార్ జిల్లా పర్యాటక శాఖ అధికారి అన్వర్, పర్యాటక శాఖ బోటింగ్ అధికారి గంగ బాబు తదితరులు పాల్గొన్నారు

## తక్కువ పని గంటలు..ఎక్కువ ఉత్పత్తి

సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందిన దేశాలు తమ కార్మికులు, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గిస్తుంటే.. దీనికి భిన్నంగా భారత్‌లో కార్మికులపై పని గంటలను మరింత పెంచుతూ బానిసలను చేసే ప్రయోగాలు ముమ్మరం చేస్తున్నారు. జపాన్‌లో దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ పని గంటల తగ్గింపు ప్రయోగంతో భారీగా ఉత్పత్తి పెరిగింది. మైక్రోసాఫ్ట్ 2019 ఆగస్టులో "వర్క్-లైఫ్ ఛాయిస్ ఛాలెంజ్ సమ్మర్ 2019" అనే ప్రయోగాన్ని జపాన్‌లో నిర్వహించింది. ఇందులో ఉద్యోగులకు వారానికి నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేసింది. ఐదవ రోజు పైగా చెల్లింపు సెలవుగా ఇచ్చింది. ఈ ప్రయోగం 2,300 మంది ఉద్యోగులపై నిర్వహించబడింది. ఫలితంగా ఉత్పాదకత 40 శాతం పెరిగింది. ఇది "లెస్ టైమ్, మోర్ అవుట్‌పుట్ (తక్కువ సమయం, ఎక్కువ ఉత్పత్తి)" సూత్రాన్ని రుజువు చేసింది. ఈ కార్యక్రమం జపాన్‌లోని సుదీర్ఘ పని గంటల సంస్కృతిని సవాలు చేయడానికి రూపొందించింది. ఇక్కడ "కరోషి" (అధిక పని వల్ల మరణం) ఒక తీవ్రమైన సమస్యగా ఉండటంతో మైక్రోసాఫ్ట్ ఈ కొత్త విధానాన్ని ప్రయోగించింది. దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ ప్రయోగ వివరాలు.. ఉద్యోగులకు శుక్రవారాలు సెలవు ప్రకటించారు. అలాగని వారి జీతంలో ఎటువంటి కోత పెట్టలేదు. సమావేశాలను 30 నిమిషాలకు పరిమితం చేశారు. ఆన్‌లైన్ సమావేశాలను ప్రోత్సహించడం ద్వారా పని సామర్థ్యాన్ని మెరుగుపరిచారు. ఫలితంగా సమావేశాల సంఖ్య 46 శాతం తగ్గింది. ఉద్యోగులు పనిలో ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. సగటు ఉద్యోగి ఉత్పాదకత, అమ్మకాలు 39.9 శాతం పెరిగింది. విద్యుత్ వినియోగం 23.1 శాతం తగ్గింది. కాగితం ముద్రణ 58.7 శాతం తగ్గడంతో పర్యావరణ ప్రయోజనాలు పెరిగాయి.

## 10వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలి

ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాల యాజమాన్యాలు పిలుపునిచ్చిన

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్






**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూలై 8:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని ఈ నెల 10వ తేదీన అన్ని అంశాలతో సుమారు 4గంటల పాటు విజయవంతంగా నిర్వహించాలని ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాల యాజమాన్యాల తో మెగా పేరెంట్ మీట్ గురించి అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క ప్రణాళిక సన్నాహాలతో మెగా పేరెంట్ టీచర్ మీట్ నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడంలో భాగస్వామ్యం వహించాలని ఆయన స్పష్టం చేశారు తల్లి దండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను మెరు గుపరచడం, విద్యార్థుల అభ్యసన పురోగతిని చర్చించడం, పాఠశాల కార్య క్రమాలను తెలియజేయడం విద్యార్థుల సామర్థ్యాలపై అంచనా వేసి ఉజ్వల భవి ష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు తల్లిదండ్రులు ఉపాధ్యా యులకు సౌకర్యవంతమైన విద్యార్థులు ఉపాధ్యాయు లు వారి తల్లిదండ్రులకు అనువైన వేదికను ఏర్పాటు చేసు కోవాలని సూచించారు షెడ్యూల్ ప్రకారం ప్రారంభ సమయం, ప్రసంగాలు, చర్చా సమయాలు, విరామాలు, ముగింపు అంశాలపై సమయపాలన పాటించాలన్నారు.కార్యక్రమ నిర్వహణకు వివిధ పనులను పంచుకోవడానికి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేయా లన్నారు.పాఠశాల యాజ మాన్యం, ప్రధానోపాధ్యా యులు విద్యా నిపుణుల ద్వారా విద్య ప్రాముఖ్యత, పాఠశాల విధానాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి ప్రసంగాలు నిర్వహించాలన్నారు ప్రతి విద్యార్థి యొక్క పురోగతి, బలాలు, బలహీనతలు మరియు మెరుగుదల అంశాలపై తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య వ్యక్తిగత చర్చలకు సమయం కేటాయించాల న్నారు తల్లిదండ్రులు తమ సమస్యలను లేదా సందే హాలను నివృత్తి చేసుకోవ డానికి ఒక వేదికను మెగా పేరేంటి టీచర్ మీటింగ్ అందిస్తుందన్నారు. ఈ వేదిక విద్యార్థుల అభ్యస నానికి మరియు పాఠశాల అభి వృద్ధికి గణనీయంగా దోహదపడుతుందన్నారు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు అన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించా లన్నారు అమ్మపేరుతో మొక్కలు నాటడం, ఆటలపోటీలు, సహపంక్తి భోజనాలు ఇలా పండుగ వాతావరణంలో సమావే శాలను నిర్వహించాలన్నా రు .10వ తేదీ ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్ టీచర్ మీటింగులు ప్రారంభమవుతాయని. తల్లిదండ్రులు, ఇతర ప్రముఖలను పాఠశాలలకు ఆహ్వానిస్తారన్నారు. అక్కడ ఏర్పాటు చేసే ఓపెన్‌హౌస్ ఫొటోబూత్ వద్ద విద్యా ర్థులు, తల్లిదండ్రులు ఫొటో దిగుతారు. ప్రతివిద్యార్థి తల్లిదండ్రులతో సంబంధిత క్లాస్ టీచర్ ప్రత్యేకంగా సమావేశమై పిల్లల సమగ్ర పురోగతి కార్డులు(ప్రోగ్రస్), హెల్త్‌కార్డులు అందిస్తార న్నారు అదేసమయంలో తల్లికి వందనం పథకం, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంట్ మీటింగ్, మనబడి మేగజైన్ తదితర అంశాల గురించి అవగా హన కల్పించాలన్నారు 11గంటలకు విద్యార్థులతో వారి తల్లులకు పుష్పాలు సమర్పించి పాదాలకు నమస్కరించే కార్యక్రమం నిర్వహించి అనంతరం తల్లిపేరుతో మొక్కను విద్యార్థి నాటాలన్నారు డ్రగ్స్, సైబర్ అవేర్‌నెస్ కార్యక మాలు నిర్వహిం చాలన్నారులన్నారు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములం అవుతామంటూ సామూహిక ప్రతిజ్ఞ చేయించాలన్నారు. చివరగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యాకమిటీ ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, ఆహ్వానితులు కలసి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి సహపంక్తి భోజనాలు నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సలీం భాష, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారి బి వి ఎస్ సుబ్రహ్మణ్యం, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి వి సోమశేఖర రావు తదితరులు పాల్గొన్నారు

# 34 కి.మీ మైలేజీ ఇచ్చే ఈ చౌక కారుపై లక్ష రూపాయల తగ్గింపు



మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. మారుతి సుజుకి ఈ నెలలో తన అరీనా అవుట్‌లెట్‌ల ద్వారా విక్రయించే మోడళ్లపై డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ వాహనాల జాబితాలో మారుతి సుజుకి వాగన్ ఆర్ పేరు కూడా ఉంది. ఈ బెస్ట్ సెల్లింగ్ హ్యాచ్‌బ్యాక్‌పై భారీ డిస్కౌంట్‌ను అందిస్తోంది కంపెనీ. వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ 1.0 పెట్రోల్ మాన్యువల్ వేరియంట్, వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ సిఎన్జి మాన్యువల్ పై అత్యధిక డిస్కౌంట్ రూ.1.05 లక్షలుగా ఉంది. దీనితో పాటు వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష డిస్కౌంట్ అందుబాటులో ఉంది. సీఎన్‌జీ మోడల్ మైలేజీ లీటర్‌కు 34 వరకు ఇవ్వనుంది. మారుతి వాగన్ ఆర్ జపనీస్ ఆటోమేకర్ల అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ కారు. మారుతి వాగన్ ఆర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 5,78,500 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీని టాప్ స్పెక్ వేరియంట్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 7,61,500 చెల్లించాల్సి ఉంటుంది. మారుతి వ్యాగన్ ఆర్ 1197 సిసి, కె12ఎన్, 4-సిలిండర్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంటుంది. ఈ కారులోని ఈ ఇంజిన్ 6,000 ఆర్‌పిఎమ్ వద్ద 66 కిలోవాట్ లేదా 89.73 పిఎస్‌ల శక్తిని, 4,400 ఆర్‌పిఎమ్ వద్ద 113 ఎన్‌ఎమ్‌ల టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. ఈ కారులో ఆటో గేర్ షిఫ్ట్ టెక్నాలజీ కూడా ఉంది. వాగన్ ఆర్‌లో వాలులపై ప్రయాణించడానికి హిల్ హోల్డ్ అసిస్ట్ ఫీచర్ ఉంది. ఇప్పుడు భద్రత కోసం ఈ కారులో 6 ఎయిర్ బ్యాగ్స్ ఫీచర్ కూడా చేర్చింది కంపెనీ.

స్పోర్ట్స్

# శ్రీలంక జట్టు ప్రకటన.. స్టార్ ప్లేయర్లు రీ ఎంట్రీ




బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు 17 మందితో సభ్యులతో కూడిన తమ జట్టును శ్రీలంక క్రికెట్ మంగళవారం ప్రకటించింది. ఈ జట్టుకు చరిత్ అసలంక సారథ్యం వహించనున్నాడు. కాగా గత కొంతకాలంగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆల్‌రౌండర్లు దసున్ షనక చమిక కరుణరత్నేలకు సెలక్టర్లు తిరిగి పిలుపునిచ్చారు. అదేవిధంగా యువ పేసర్ ఎషాన్ మలింగకు తొలిసారి లంక టీ20 జట్టులో చోటు దక్కింది. ఐపీఎల్, సౌతాఫ్రికా టీ20 వంటి ఫ్రాంచైజీ లీగ్స్‌లో మలింగ అద్భుతమైన ప్రదర్శనతో సెలక్టర్లను ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అతడిని సెలక్టర్లు టీ20 జట్టులోకి తీసుకున్నారు. మలింగకు డెత్‌లో బౌలింగ్ చేసే సత్తా ఉంది. ఇక ఈ జట్టులో కెప్టెన్ అసలంకతో కుశాల్ మెండిస్, నిస్సాంక, కమిందు మెండిస్ వంటి స్టార్ బ్యాటర్లు ఉన్నారు. బౌలింగ్ విభాగంలో మతీషా పతిరాన, వానిందు హసరంగా, నువాన్ తుషారా వంటి కీలక ప్లేయర్లు ఉన్నారు. కాగా ఈ సిరీస్ టీ20 వరల్డ్‌కప్-2026 సన్నాహాల్లో భాగంగా జరగనుంది. ఇరు జట్ల మధ్య టీ20 సిరీస్ జూలై 10 నుంచి ప్రారంభం కానుంది. కాగా వచ్చే ఏడాది జరగనున్న పొట్టి ప్రపంచకప్‌నకు శ్రీలంక, భారత్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇక ఇప్పటికే మూడు వన్డేల సిరీస్‌లో శ్రీలంక, బంగ్లా జట్లు చెరో విజయంతో సమంగా ఉన్నాయి. సిరీస్ ఫలితాన్ని తేల్చే మూడో వన్డే పల్లెకలే వేదికగా మంగళవారం జరుగుతోంది.

**బంగ్లాతో టీ20 సిరీస్‌కు శ్రీలంక జట్టు**

చరిత్ అసలంక (కెప్టెన్), పాతుమ్ నిస్సాంక, కుసల్ మెండిస్, దినేష్ చండిమల్, కుసల్ పెరీరా, కమిందు మెండిస్, అవిష్క ఫెర్నాండో, దసున్ షనక, దునిత్ వెల్లలగే, వనిందు హసరంగా, మహేశ్ తీక్షణ, జెఫ్రీ వందేర్సే, చమిక కరుణరత్నే, మతీషా పతిరనా, నువాన్ తుషార, బినుర ఫెర్నాండో, ఎషాన్ మలింగ.

## బ్రియాన్ లారా రికార్డును ఎందుకు బ్రేక్ చేయలేదంటే.. ముల్డర్ ఏం చెప్పాడో తెలుసా?



బులవాయో: జింబాబ్వేతో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ వియాన్ ముల్డర్ 367 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. త్రిశతకంతో ఆకట్టుకున్న ముల్డర్.. తృటిలో బ్రియాన్ లారా రికార్డును బ్రేక్ చేసే అవకాశాన్ని వదులుకున్నాడు. టెస్టుల్లో లారా అత్యధికంగా 401 రన్స్ చేశాడు. అయితే ఆ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉన్నా.. ముల్డర్ మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఎందుకు ఇన్నింగ్స్ డిక్లేర్ చేయాల్సి వచ్చిందో చెప్పిండు. బ్రియాన్ లారా మీద ఉన్న గౌరవం వల్లే తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసినట్లు చెప్పాడు. దక్షిణాఫ్రికా తన తొలి ఇన్నింగ్స్‌లో 626 రన్స్ చేయగా, ఫస్ట్ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 170 రన్స్‌కే ఆలౌటైంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 51 రన్స్ చేసింది. బ్రియాన్ లారా ఓ లెజెండరీ ప్లేయర్ అని, అతను 410 రన్స్ స్కోర్ చేశాడని, ఆ స్థాయి ఆటగాడి రికార్డును అలాగే ఉంచడం గౌరవప్రదంగా ఉంటుందని ముల్డర్ తెలిపాడు. ఒకవేళ మళ్లీ 400 రన్స్ స్కోర్ చేసే ఛాన్స్ వస్తే ఇలాగే చేయనున్నట్లు చెప్పాడు. తను తీసుకున్న నిర్ణయాన్ని కోచ్ శుక్రి కాన్‌రాడ్‌కు చెప్పినట్లు తెలిపాడు. తాను కూడా అదే చెప్పాడని, ఆ రికార్డు లెజెండ్ వద్దే ఉండనివ్వు అని, నా భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పలేం, కానీ బ్రియాన్ లారా రికార్డు ఆయన ఖాతాకే ఉంటే సరిపోతుందన్నాడు. గతంలో దక్షిణాఫ్రికా ప్లేయర్ హసీమ్ ఆమ్లా అత్యధికంగా టెస్టుల్లో 311 రన్స్ చేశాడు. ఆ రికార్డును ముల్డర్ బ్రేక్ చేశాడు. 2012లో ఓవల్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమ్లా ఆ స్కోరు చేశాడు. ట్రిపుల్ సెంచరీ చేసిన రెండవ సౌతాఫ్రికా ప్లేయర్‌గా ముల్డర్ నిలిచాడు. అత్యంత వేగంగా త్రిశతకం చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ముల్డర్ 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయగా, వీరేంద్ర సెహ్వాగ్ 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ కొట్టాడు. ముల్డర్ తన ఇన్నింగ్స్‌లో 334 బంతులు ఆడాడు. దాంట్లో 49 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి.

## అతడు కోహ్లి, టెండుల్కర్ స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు: ఇంగ్లండ్ మాజీ బ్యాటర్




టీమిండియా టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ మార్క్ బుచర్ ప్రశంసలు కురిపించాడు. మిడిలార్డర్‌లో కీలకమైన నాలుగో స్థానంలో చక్కగా రాణిస్తున్నాడని.. సచిన్ టెండుల్కర్, విరాట్ కోహ్లిల స్థానాన్ని అతడు భర్తీ చేస్తున్నాడని కొనియాడాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ బ్యాటర్‌గా అదరగొడుతున్నాడని.. మంచినీళ్లప్రాయంలా పరుగుల వరద పారిస్తున్నాడని ప్రశంసించాడు. ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా గిల్ భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా తన ప్రయాణం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టుల సిరీస్‌లో తొలుత టీమిండియాను ఓటమి పలకరించింది. లీడ్స్‌లో శుబ్‌మన్ గిల్ సహా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ (రెండు సెంచరీలు) శతక్కొట్టినా.. బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యం వల్ల ఓటమిపాలైంది. అయితే, రెండో టెస్టులో మాత్రం ఆ తప్పిదాన్ని పునరావృతం చేయలేదు. మరోసారి బ్యాటర్‌గా దుమ్మురేపిన గిల్.. కెప్టెన్‌గానూ అదరగొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) కొట్టిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ శతకం (161)తో అలరించాడు. సారథిగానూ తనదైన వ్యూహాలతో ముందుకు సాగి జట్టుకు చారిత్రాత్మక? విజయం అందించాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌ను ఏకంగా 336 పరుగులతో ఓడించిన భారత్.. ఈ వేదికపై తొలిసారి విజయభేరి మోగించింది. ప్రస్తుతానికి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ నేపథ్యంలో శుబ్‌మన్ గిల్‌ను ఉద్దేశించి మార్క్ బుచర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "క్రీడా ప్రపంచంలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఉండటం కంటే ఒత్తిడితో కూడిన బాధ్యత మరొకటి ఉండదు. ప్రతీ అడుగును నిశితంగా పరిశీలిస్తూ విమర్శలు చేస్తూ ఉంటారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో కోహ్లి, టెండుల్కర్ స్థానాన్ని గిల్ భర్తీ చేస్తున్నాడని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడిపై ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడి ఉంది. అయినా సరే.. మంచినీళ్లప్రాయంగా తన పని చేసుకుంటూ పోతున్నాడు. కొత్త బాధ్యతను ఎంతో చక్కగా, సౌకర్యవంతంగా నిర్వర్తిస్తున్నాడు" అని గిల్‌పై బుచర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇండియా టుడేతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు. కాగా భారత్- ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు (జూలై 10-14)కు లార్డ్స్ వేదిక.



# బ్లాక్ డ్రెస్‌లో అందాలతో మతిపోగొడుతున్న సందీప ధార్..



## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో.. ఫస్ట్ లుక్ అదిరిపోయింది

హీరో రవితేజ సోదరుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా నటిస్తున్న చిత్రానికి 'మారెమ్మ' అనే టైటిల్ ఖరారు చేశారు. మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపా బాలు కథానాయిక. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి 'మారెమ్మ' టైటిల్ ప్రకటించి, ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. "పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'మారెమ్మ'. మాధవ్‌ను ఫెరోషియస్ రగ్డ్ లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నారు నాగరాజ్. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా మేకోవర్ అయ్యారు" అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఉమేష్ విలాసాగరం, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కుశాల్ రెడ్డి కందాలా, కెమెరా: ప్రశాంత్ అంకిరెడ్డి, సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి.

## జిమ్‌కి వెళ్లడం మానేశాను.. బరువు తగ్గుకుంటూ వచ్చానంటున్న విద్యా బాలన్



సాధారణంగా బరువు తగ్గేందుకు చాలా మంది జిమ్‌కి వెళుతుంటారు. అయితే జిమ్‌కి వెళ్లడం మానేసిన దగ్గర నుండి బరువు తగ్గుతూ వచ్చిందట. ఓ ప్రముఖ హీరోయిన్. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ అందాల నటి విద్యా బాలన్. ఆమె పద్మశ్రీ, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఎన్టీఆర్ కథానాయకుడు' మరియు 'ఎన్టీఆర్ మహానాయకుడు' చిత్రాలో బసవతారకమ్మ పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో విద్యా బాలన్ తన శరీర ఆకృతి గురించి మాట్లాడింది. కెరీర్ ఆరంభం నుంచి తాను అనేక విమర్శలు ఎదుర్కొందట. లావుగా ఉన్నావు, ఫిట్‌గా లేవు అనే విమర్శలు తీవ్రంగా ఎదుర్కొన్నట్టు చెప్పింది.ల అయితే వాటిని అధిగమించేందుకు కఠినమైన డైట్లు, జిమ్ సెషన్లు ప్రయత్నించిన, ఫలితం కనిపించలేదని పేర్కొంది.అయితే చివరికి చెన్నైకి చెందిన 'ఆమూర్ న్యూట్రిషన్ గ్రూప్' తో సంప్రదించగా, ఆమెకు బరువు సమస్య ఫాట్ వల్ల కాకుండా శరీరంలో ఏర్పడిన ఇన్‌ఫ్లమేషన్ వల్ల అని స్పష్టమైందట. వారి సూచనలతో ఏడాది పాటు ఎలాంటి వ్యాయామం లేకుండా కేవలం డైటింగ్ ద్వారా బరువు తగ్గానని విద్యా చెప్పింది. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను అంటూ విద్యా బాలన్ చెప్పుకొచ్చింది. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఒకే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడం లేదని పేర్కొనడం కొసమెరుపు. 2003లో బెంగాలీ చిత్రం 'భలో థేకో' ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన విద్యా బాలన్, 2005లో 'పరిణీతా' సినిమాతో హిందీ చిత్రరంగంలో అడుగుపెట్టింది. తర్వాతి కాలంలో ఆమె నటించిన 40కు పైగా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. 2024లో విడుదలైన హర్రర్ కామెడీ 'భూల్ భూలయ్యా 3' లో మంజులికా, మల్లికా అనే రెండు విభిన్న పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించింది. విద్యా బాలన్ తన నటనతోనే కాదు, స్పష్టమైన అభిప్రాయాలతో, ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తిత్వంతోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. 46 ఏళ్ల విద్యా బాలన్ ఆరోగ్యంపై ఆమె తీసుకున్న చొరవ, బాడీ షేమింగ్‌కు ధీటుగా ఇచ్చిన సమాధానం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

## అల్లు అర్జున్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ నటుడు విల్ స్మిత్?



పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com